నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

ఆదివారం 27 ఆగస్టు 2023

1

నేడు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-గణపురం

నేడు గణపురం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం జరగనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ రూరల్ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆశీస్సులతో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించారన్నారు. నేడు మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం జరుగుతుందని తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి , జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని , జిల్లా చైర్మన్ గ్రంథాలయ సంస్థ, రైతు బంధు సమితి నాయకులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై తమ ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించి నూతన కమిటీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.



ప్రయాణంలో ప్రాణాలకు రక్షణ హెల్మెట్



నవతెలంగాణ-చెన్నారావుపేట

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రమాద సమయంలో ప్రాణాలకు రక్షణగా ఉంటుందని ఎస్ఐ తో ట మహేందర్ వాహనదారులు సూచించారు. శనివారం మండల కేంద్రంలోనీ ప్రయాణికులకు ప్రమాదాలపైఅవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ, మ ద్యం సేవించి వాహనాలను నిర్లక్ష్యం వహిస్తూ హెల్మెట్ ధరించకుండా వాహనాలపై నడుపుతూఎంతోమంది ప్రాణాలు కోల్పోతు న్నారన్నారు.ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించిప్రయాణాలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరల పట్ల ప్రతిప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ క్రాంతి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శివశక్తి మహాక్షేత్ర నిర్మాణ భూమి పూజా మహోత్సవం



నవతెలంగాణ-ఆత్మకూర్

శ్రీశివశక్తి మహాక్షేత్ర నిర్మాణభూమి పూజ వేద పండితుల పర్యవేక్షణ లో పండితుల బృందం వేద మంత్రోచ్చరణతో నిర్వహిం చారు. శనివారం మండలం కామారంలో శ్రీ శివశక్తి క్షేత్ర దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు,అష్టాదశ శక్తిపీఠల నిర్మాణానికి శ్రీశైలం మల్లికార్జున స్వామి పీఠాధిపతి బాలశంకరశాస్త్రి, కాగితపు గణేష్ వేదపండితులు ఆలయ కమిటీ చైర్మన్, తిప్పని రామ్మూర్తి,కందుకూరి నరేష్ చేతుల మీదుగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దాస్యం అభినవ్ భాస్కర్, ఏఎంసి వైస్‌చైర్మన్ గజ్జి విష్ణు, మత్స్య శాఖ చైర్మన్ బయ్య తిరుపతి,చిమ్మని దేవరాజు, డైరెక్టర్ జయపాల్ రెడ్డి,గట్టు మ హేందర్‌రెడ్డి,బరుపట్ల కిరిటి, వెంకన్న ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఆశావహుల పోటాపోటీ

ములుగు, భూపాలపల్లిలో ఒక్కటే దరఖాస్తు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 శాసనసభ నియోజక వర్గాలకుగాను కాంగ్రెస్ పార్టీకి 54 మంది ఆశావహులు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో ములుగు నుండి ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క), భూపాలపల్లి నుండి గండ్ర సత్యనారాయణరావులు ఒక్కరే దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. వర్ధన్నపేట నియోజకవర్గం నుండి 11 మంది ఆశావహులు పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నర్సంపేట నియోజకవర్గం నుండి ఇద్దరు నేతలు దరఖాస్తు చేసుకున్నారు. సెప్టెంబర్ రెండో వారం లేదా మూడో వారంలో తొలి జాబితా విడుదలయ్యే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆశావహులు 53 మంది టిపిసిసికి దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 25వ తేదీ తుది గడువవడంతో దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. సెప్టెంబర్ 2వ వారం లేదా మూడో వారంలో తొలి జాబితాను ప్రకటించే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అత్యధికంగా వర్ధన్నపేట నియోజకవర్గానికి 11 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ మంత్రి కొండా సురేఖతోపాటు వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంబాడి రవీందర్, అజ్మతుల్లా హుస్సేని దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నాయిని రాజేందర్‌రెడ్డి, జంగా



రాఘవరెడ్డి, కట్ల శ్రీనివాస్, రేపల్లె శ్రీనివాస్, తక్కళ్లపల్లి సారిక, రేపల్లె రంగనాథ్‌లు దరఖాస్తు చేశారు.

ములుగు, భూపాలపల్లిలో ఒక్కరొక్కరే..

ములుగు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క) ఒక్కరే పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణరావు ఒక్కరే దరఖాస్తు చేసుకున్నారు.

పరకాలలో 'కొండా'

పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ ఇనుగాల వెంకట్రామిరెడ్డితోపాటు అవేలి దామోదర్, కట్కూరి దేవేందర్‌రెడ్డి, బొమ్మతి విక్రమ్‌లు దరఖాస్తు చేసుకోగా, కొండా మురళీ సతీమణి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

నియోజకవర్గం	ఆశావహులు
వరంగల్ తూర్పు	కొండా సురేఖ, ఎర్రబెల్లి స్వర్ణ, ఎంబాడి రవీందర్, అజ్మతుల్లా హుస్సేని
వరంగల్ పశ్చిమ	నాయిని రాజేందర్‌రెడ్డి, జంగా రాఘవరెడ్డి, కట్ల శ్రీనివాస్, రేపల్లె శ్రీనివాస్, తక్కళ్లపల్లి సారిక, రేపల్లె రంగనాథ్
జనగామ	కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఎర్రమల్ల సుధాకర్, గిరి కొండల్‌రెడ్డి
పాలకుర్తి	హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, బండి సుధాకర్‌గౌడ్, హనుమాండ్ల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్
పరకాల	ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కొండా మురళీధర్‌రావు, అవేలి దామోదర్, కట్కూరి దేవేందర్‌రెడ్డి, బొమ్మతి విక్రమ్
మహబూబాబాద్	పోరిక బలరాంనాయక్, బెల్లయ్యనాయక్, డాక్టర్ భూక్యా మురళీనాయక్, నునావత్ రాధ, నునావత్ రమేష్, దస్రూనాయక్
స్టేషన్‌ఘన్‌పూర్	దొమ్మాటి సాంబయ్య, సింగాపురం ఇందిర, చేపూరి వినోద్, డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ, గంగారపు అమృతరావు, డాక్టర్ రాజమౌళి
డోర్నకల్	జాటోత్ రామచంద్రునాయక్, మాలోత్ నెహ్రూనాయక్, నునావత్ భూపాల్‌నాయక్
నర్సంపేట	దొంతి మాధవరెడ్డి, కత్తి వెంకటస్వామి
వర్ధన్నపేట	నమిండ్ల శ్రీనివాస్, కెఆర్ నాగరాజు, బక్క జడ్సన్, సిరిసిల్ల రాజయ్య, సుంచు రవి, బందెల భద్రయ్య, పులి అనిల్, ఆనంద్‌కుమార్, నరుకుడు వెంకటయ్య, యాక స్వామి, డాక్టర్ పెరుమాన్
ములుగు	ధనసరి అనసూయ (సీతక్క)
భూపాలపల్లి	గండ్ర సత్యనారాయణరావు



174 సర్వే నెంబర్ భూమి పై స్టేటస్కో రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట నిరుపేదల ధర్నా

నవతెలంగాణ-జనగామ

బచ్చన్నపేట మండలం చినరాంచెర్ల గ్రామ శివారు గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కోను వెంటనే రద్దుచేసి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా 174 సర్వే నెంబర్ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని దఫ దఫాలుగా సీపీఐ(ఎం) పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. అట్టి భూమిలో గత నాలుగు నెలల క్రితం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుంటే అక్రమంగా పోలీసులు 74 మందిపై కేసులు పెట్టారని ఎన్ని నిర్బంధాలు పెట్టినా, పేదలకు న్యాయం జరిగేంత వరకు ముందుకు పోతది తప్ప సీపీఎం ఎప్పుడు వెనకడుగు వేయదన్నారు. భూమి విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదన్నారు. 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కోను రద్దు చేసే అధికారం కలెక్టర్ చేతిలో ఉన్న కాలయాపన చేస్తూ అనేక సంఘటనలకు తావిస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కోను వెంటనే రద్దుచేసి అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు పంచాలని ఆయన కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు సిపిఎం నాయకులు అందించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి ఆహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, జోగు ప్రకాష్, ఎండి అజారుద్దీన్, మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్, కళ్లెం శైలజ, అన్య బోయిన రాజు, నరసింహులు, బాలరాజు, బుచ్చమ్మ, అర్చన శోభ, రమేష్, ప్రమీల, రాములు, లింగం, వెంకటేష్, సురేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇద్దరు ఉపాధ్యాయులలో ఒకరు బదిలీ

'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఇద్దరే విద్యార్థులు..ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్న పాఠశాల కథనం 'నవ తెలంగాణ'లో దినపత్రికలో రావడంతో ఎంఈఓ రమాదేవి ఇద్దరిలో ఒక్కరిని బదిలీ చేస్తున్నామని తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో ఐదు తరగతులు..ఇద్దరు ఉపాధ్యాయులు..ఇద్దరే విద్యార్థులు ఉన్నారు.ఈ పాఠశాల వార్తా కథనం నవ తెలంగాణ దినపత్రికలో 'ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం' అనే వార్తా కథనానికి ఎంఈఓ రమాదేవి స్పందిస్తూ వివరాలు సేకరించి ఇద్దరి ఉపాధ్యాయుల నుండి రిజ్వానా అనే టీచర్ ను బదిలీ చేస్తున్నామని ఇన్ని రోజులు అక్కడ విద్యార్థులు ఉన్నారని అనుకున్నాం అన్నారు.ఆ పాఠశాలకు ఒక్కరే ఉపాధ్యాయులు చాలు అన్నారు.గత ఆరు నెలల నుంచి విద్యార్థులను పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు చెప్పామన్నారు. అయినా కూడా ఇద్దరే విద్యార్థులు ఉండటం వారికి ఇద్దరు ఉపాధ్యాయులు అవసరం లేదన్నారు. ఒకరిని విద్యార్థులు ఉన్న చోటకి బదిలీ చేస్తున్నామని నవతెలంగాణ కు తెలిపారు.

ఉపాధ్యాయులలో కలవరం..

ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల లోని ఉపాధ్యాయుల పని తీరుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమయపాలన పాటించకపోవడంతో పాటు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.ఇదే కటాక్షపూర్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండే విషయంలో ఉపాధ్యాయులు మహిళా సంఘాల మధ్య చిచ్చు పెట్టడంతో ఒక మహిళ క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసినదే.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల చొరవచూపి విద్యా బోధన జరిగే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



మహాధర్నాను జయప్రదం చేయండి

యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టి.లింగారెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

సెప్టెంబర్1న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండని యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టి.లింగారెడ్డి డిమాండ్. చేశారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, సమస్యల పరిష్కారనికై డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేపట్టిన దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపట్టిందని వారు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్పీసీ రాష్ట్ర బాధ్యులు శనివారం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర స్టీరింగ్‌కమిటీ సభ్యులు టి.లింగారెడ్డి మాట్లాడుతూ జూన్ 30 వ తేదీతో మొదటి వేతన సవరణ కమిషన్ గడువు ముగిసినందున రెండవ వేతన సవరణ కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేసి,కమిషన్ సిఫార్సులు వచ్చేంత వరకు మధ్యంతర భృతి ఐ ఆర్ చెల్లించాలని,ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న డీఏ లను వెంటనే విడుదల చేయాలని,ప్రతినెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని,ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయుల నియామకాలు చేయక, ప్రమోషన్లు బదిలీలు చేపట్టని కారణంగా అనేక పాఠశాలల్లో వేలాదిగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల స్టీరింగ్ కమిటీ సభ్యులు యూఎస్పీసీ రాష్ట్ర బాధ్యులు కె.సోమశేఖర్ యూటీఎఫ్, ఎస్.తిరుపతి టీపీటీఎఫ్, ఎ.శ్రీనివాసరెడ్డి(డిటిఎఫ్), ఆర్.రమేష్ (టి పిటీఎఫ్), ఎం.సదాశివరెడ్డి, కె.శ్రీనివాస్, టి.కుమార్, ఎ.గోవిందరావు, పి.రాజు,జి. సత్యనారాయణ, టి.సుదర్శనం, బి. వెంకట్ రెడ్డి, పి.మనోజ్, కె.యాకయ్య,జిల్లా కమిటీ సభ్యులు, మండలాల బాధ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట : దాస్యం

నవతెలంగాణ-కాజీపేట

కులవృత్తులకు తెలంగాణ సర్కార్ పెద్దపీట వేసి ఆదుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వడ్డేపల్లి చెరువులో సమీకృత మత్స్య శాఖ అభివద్ధి పథకంలో బాగంగా 3లక్షల 60వేల చేపపిల్లలను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయని, మత్స్యకారుల అభివృద్ధి కోసం మొబైల్ వాహనాలు, మోటర్ సైకిల్‌లు అందిస్తున్నామని, తద్వారా మత్స్యకారులు సమీప పట్టణప్రాంతాలలో చేపలు అమ్ముకునే అవకాశం ఉందన్నారు. చెరువుల్లో చేపలు వదలడంతో సత్ఫలితాలు వచ్చి నీలి విప్లవం వైపు బాటలు పడుతున్నాయని, 2016 సంవత్సరంలో సీఎం కేసీఆర్ మహోన్నత లక్ష్యంతో ప్రారంభించిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం నేడు ఇతరరాష్ట్రాలు హర్షించేవిధంగా ప్రయోజనాలు కలుగుతు న్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 ఔట్‌లెట్ల ఏర్పాటు ద్వారా తెలంగాణ బ్రాండ్ పేరుతో చేపల విక్రయాలు, చేపల వంటకాలు అందు బాటులోకి వచ్చాయన్నారు. ప్రజా సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం



పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాకాధికారి విజయ భారతి, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, ఎలుకాంటి రాములు,ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు 18వేలు పారితోషకం ఇవ్వాలి

నవతెలంగాణ-కాజీపేట

ఆశ వర్కర్లకు పనిని బట్టి పారితోషకం కాకుండా ఫిక్స్‌డ్ జీతం నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్లచక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాజీపేట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి నేటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక శిక్షణలు పొంది రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బీపీ, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తు, ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తూ తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారనీ, డబ్ల్యుహెచ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది. పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగింది. పారితోషికాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానాల్లో ఎదురు నిర్వహిస్తున్నప్పటికీ ఆశా వర్కర్లకు మాత్రం రూ6వేల నుండి రూ.9750లు జీతాలను ప్రభుత్వం చెల్లిస్తుందని ఒకవైపు పని భారం మరొకవైపు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో ప్రభుత్వం అందించే జీతాలు సరిపోక ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే ఆశ వర్కర్ల జీవితాన్ని 18 వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.



పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, టీబీ స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని,టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి, లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించి, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే ఇవ్వాలని, 32 రకాల రిజిస్టర్‌లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. నాణ్యతతో కూడిన ఐదు సంవత్సరాల యూనిఫాం వెంటనే ఇవ్వాలని, ఆశా వర్కర్లకు ప్రసూతి సెలవుల పైన వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సింగారపు రమ, ఆరూరి లత, పొడిశెట్టి సౌందర్య, డోలి రమాదేవి, సిహెచ్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను రక్షించడం మన బాధ్యత

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

నాటిన ప్రతీ మొక్కను రక్షించడం మన బాధ్యత అని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం తూర్పు నియోజకవర్గ పరిధి ఉర్సు లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషాలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 9వ విడత హరితహారంలో భాగంగా జిల్లా లక్ష్యం 3 లక్షల మొక్కలను జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ, ప్రతి వార్డు, ప్రతి ఇంటిలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. నాటిన మొక్కలలో ఏవైనా మొక్కలు చనిపోయి ఉంటే వాటికి రీప్లేస్ చేసి మొక్కలు నాటాలని అన్నారు. ఎక్కడైతే ఖాళీ స్థలాలు ఉంటాయో గుర్తించి మొక్కలను నాటాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కని రక్షించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. హరితహారం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించడం సంతోషమన్నారు. ఈ ప్రాంతాన్ని చూస్తుంటే ఎంతో ఆహ్లాదకరంగా ఉందని దీనికి కారణం హరితహారం కార్యక్రమం అని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ గారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంచి ఆలోచనతో హరిత విప్లవానికి నాంది పలికారు. ఈ కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం చాలా సంతోషకరం గా ఉందని మేయర్ అన్నారు.



పూర్వపు మునిసిపల్ కమిషనర్, ఇప్పటి మన జిల్లా కలెక్టర్ కృషితో కేటీఆర్ జన్మదినం సందర్భంగా 6 ఎకరాల స్థలాన్ని పండ్ల మొక్కలు, పూల మొక్కలను నాటెందుకు మెంటనెన్స్ కింద తీసుకుని హరిత హారం కార్యక్రమం ఏర్పాటు చేశారని, ఇప్పుడు పండ్ల, పూల మొక్కలతో నిండి ఉందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు ఈ మొక్కలతో మంచి బిజినెస్ చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ తెలంగాణ వర్షాభావ పరిస్థితులు తక్కువ ఉన్నాయని అవి పెంచేందుకు హరితహారం కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి గారు ప్రారంభించారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య , కార్పొరేటర్ మరి పెల్లి రవి, మెప్మామహిళా సంఘాలు,ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని మొక్కలు నాటారు.



పేదలకు పట్టాలివ్వకుండా మోసం

గృహలక్ష్మీ పేరుతో కొత్తనాటకానికి తెరలేపిన ప్రభుత్వం

సీపీఎం శిక్షణా తరగతుల్లో టి.ఉప్పలయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వం పేదప్రజల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ గుడిసెవాసులకు పట్టాలు ఇస్తామని చెప్పి మోసం చేయడమే కాకుండా గృహలక్ష్మి పేరుతోనే మరో నాటకాన్ని తెరలేపిందని సీపీఎం సెక్రటేరియట్ సభ్యులు టి.ఉప్పలయ్య విమర్శించారు. సీపీఎం శిక్షణ తరగతులు హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభం కాగా మొదటి రోజు ప్రారంభ ఉపన్యాసకులుగా ఉప్పలయ్య హాజరై ప్రసంగింస్తూ డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ పేదలకు ఏ ఒక్క స్కీములు అందనీయకుండా పేదల బతుకులు మారకుండా ప్రయత్నాలు చేస్తుందని దీనిని వ్యతిరేకించాలన్నారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా వీ.వీరన్ననాయక్, సీపీఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వైస్ ప్రిన్సిపాల్ గా వల్లేపు లింగమూర్తి వ్యవహరించారు. 'భారత కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్ర -సిపిఎం విశిష్టతను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ గొడుగు వెంకట్ బోధిస్తూ దేశలో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదట పోరాటం చేసింది కమ్యూనిస్టులే నని ఎప్పటికీ ప్రజల పక్షాన ప్రజల కోసం నిలబడేవారు కమ్యూనిస్టులే అని తెలిపారు . కార్మికులకు 8గంటల పనిదినం కావాలని ప్రతిపాదన పెట్టింది కూడా కమ్యూనిస్టులే అని తెలిపారు. ప్రజలను దోచుకునేటువంటి వాళ్ళందరూ కూడా ఒకే ఎజెండాతో ముందుకు వస్తున్నారని వారిని ప్రజల నుండి దూరం చేయాలని ప్రభుత్వ రంగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమ్మేస్తున్నాయని వాటి స్థానంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను అమలు చేస్తున్నాయని సమస్యలు పరిష్కారం చేయని యెడల తెలంగాణ గడ్డమీద పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని దానికి ప్రతి సిపిఎం కార్యకర్త ప్రజలు అంకితభావంతో పనిచేసి దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోట్ల స్వామిదాస్, కూస రాజేష్, ఎన్‌టిఆర్, సరిత, అర్షియ, రమాదేవి, స్వప్న , సంపూర్ణ, అసిన లక్ష్మి, మురళి, రమేష్, వినయ్ పాల్గొన్నారు.



హరిత రాష్ట్రంగా మార్చిన సీఎం కేసీఆర్

'కోటి వృక్షార్చన'లో మొక్కలు నాటిన చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి తెలంగాణను హరితరాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో హౌసింగ్‌బోర్డ్ కాలనీలో శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలను ఆయన నాటారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వక్షార్జన కార్యక్రమం అద్భుతమైనది అని ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు అన్నారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడి సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారు అన్నారు. తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందని ఇదంతా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7శాతం గ్రీనరీ పెరిగిందని, ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణానికి పాటుపడాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీశాతం, గ్రీనరిశాతం గణనీయంగా పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కిందనన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించిందని దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తాపట్నాయక్, మున్సిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషా పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి : సీపీఎం

సర్వే చేపట్టి తక్షణమే భూములకు హద్దులు నిర్ణయించాలి



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ పట్టణ కేంద్రంలోని సర్వేనెంబర్ 436, 32 గల ప్రభుత్వ భూములను కాపాడాలని నర్సంపేట ఆర్డీవో కష్ణవేణిని సిపిఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న కోరారు. నెక్కొండకు వచ్చిన ఆర్డీవోను వెంకన్న కలిసి ప్రభుత్వ భూములు అన్యక్రాంతమయ్యాయని అక్రమంగా సాగులోకి తీసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి, నిరుపేదలకు నివాస గృహాలకు కేటాయించాలని కోరారు. అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించిన, అగ్నిమాపక కేంద్రం కూల్చి వేసిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

మతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన రామ సహాయం ఉపేందర్ రెడ్డి తల్లి యశోదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ గొర్రె కవిత రవి, మండల నాయకులు, తదితర గ్రామ నాయకులు ఉన్నారు.

జంగాకు టికెట్ కేటాయించాలని ప్రార్థనలు

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణలో రాబోయే ఎన్నికలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డికి టికెట్ కేటాయించాలని డిజిల్ కాలనీలోని ఇమ్మానియేల్ ప్రేయర్ గాస్పెల్ చర్చ్ లో 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పాస్టర్ శ్రవణ్ కుమార్, శ్రవణ్ వరకుమారి లు శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి బాబు, రావుల విద్యాసాగర్, అశోక్, ఇమ్మడి నాగరాజు, సత్యవరం మధుకర్, సురేందర్, కాసర్ల నాగేష్, బర్ల రాజకుమార్, దొంగల కుమార్, రాజిరెడ్డి, చిన్న, రమేష్, మహిళా నాయకులు గడ్డం అర్చన, శాంత, మాధవి, ప్రగతి, యశోద తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని వీరనారాయణపూర్‌లో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వంగ యాదగిరి వృత్తిలో భాగంగా తాటిచెట్టు పైన కల్లుతీస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. తీవ్ర గాయాలైన అతనిని స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

తగ్గిన టమాట ధర

నవతెలంగాణ-శాయంపేట

జూలై నెలలో టమాట ధరలు కిలో 150 వరకు పెరిగి ధరలు ఆకాశాన్నంటగా, ప్రస్తుతం టమాటా ధర క్రమేపి తగ్గుతూవచ్చింది. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన లైబజార్లో టమాటాలను కిలో రూ.40 నుండి రూ.30 వరకు విక్రయించారు. మార్కెట్లో టమాటా రేట్లు తగ్గిపోవడంతో కొనుగోలు మందగించాయి. పెద్దసంఖ్యలో బాక్సులలో తీసుకోవచ్చుకున్న వ్యాపారులు కరాబైన టమాటాలను ఇలా రోడ్డుపై పారేసి వెళ్లిపోయారు. మొన్నటి వరకు ఆకాశాన్నంటిన ధరలతో టమాటవైపు చూడని ప్రజలు మార్కెట్లో డిమాండ్ లేకపోవడంతో రోడ్డుపైన ఇలా చూడాల్సి వస్తుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

54వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈరోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ లో జంగా రాఘవరెడ్డి గెలుపు కోసం 9వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ కత్తుల కవిత, గండ్ల స్రవంతి మహిళలు గత వారం రోజులుగా డోర్ టు డోర్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించాలని తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వంటగ్యాస్ 500 రూపాయలకు, అర్హులకు రూ.4వేలు పింఛను,చదువుకున్న మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, రైతులకు 2 లక్షల పంట రుణమాఫీ తదితర అంశాల గురించి విశదీకరించి చెప్తున్నారు.ఈ కార్యక్రమంలో మౌనిక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురి పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని గుండ్లసాగర్ గ్రామశివారులో రోడ్డు ప్రక్కన గల చెట్లపొదల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని శుక్రవారం సాయంత్రం అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసినట్లు వేలేరు ఎస్సై డి.హరిత తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ ఉప్పలయ్య, సంపత్ తదితరులతో కూడిన పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న సందర్భంలో పక్కా సమాచారంతో పేకాట ఆడుతున్న స్థలాన్ని గుర్తించి రైడ్ చేయగా నలుగురు పట్టుబడ్డారని మిగతావారు పారిపోయారన్నారు. పట్టుబడ్డ వారిని విచారించగా మిగతా ముగ్గురి పేర్లు చెప్పారన్నారు. పేకాటారాయుళ్లు మొత్తం ఏడు గురుగా గుర్తించామన్నారు. వీరంతామండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సొంపెల్లి రాజయ్య, కంకటి శ్రీహరి, గుర్రపు మహేష్, కారెల్లి రమేష్, డబ్బేట శ్రీను, పర్స నరసయ్య, ఆర్.శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నట్లు గుర్తించి వారిపై కేసునమోదుచేసినట్లు తెలిపారు. సులభమార్గంలో డబ్బుసంపాదించాలనే సంకల్పంతో ఈతప్పుడు మార్గాన్ని వారు ఎన్నుకున్నట్లు తెలిపారు. పేకాట స్థలంలో నగదు రూ.38490లు, ఒక ఆటో, పల్సర్ బైక్, నాలుగు సెల్‌ఫోన్లు, 104 ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కటిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సంగెం

పల్లారుగూడలో ఇటీవల మరణించిన మోడెం రమేష్‌గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం తరపున అధ్యక్షుడు, సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడసంఘం కార్య వర్గం, నాయకులు, బొమ్మ కోటేశం,బొమ్మ దామోదర్,జూలూరి అశోక్, బొల్లికొండ శివ, చీకటి కృష్ణ, కక్కెర్ల చిరంజీవి, పోశాల సాంబయ్య, నాగపురి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో



నవతెలంగాణ-నెక్కొండ

ఓటరు నమోదు, సవరణ ప్రక్రి యలను వేగవంతం చేయాలని, ఓ టరు సవరణలో మార్పులకు ప్రజల ను చైతన్య వంతం చేయాలని నర్సం పేట ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. తహశీల్దార్ రాజ్‌కుమార్‌తో కలిసి ఆర్డిఓ నెక్కొండ, ఫణికర, అమీన్‌పేట గ్రామాల్లోని 11పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి బిఎల్వోలకు పలు సూచనలు చేశారు. ఆర్డిఓ వెంట డిప్యూటీ తహసిల్దార్ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, విఆర్ఏ నిరంజన్ తదితరులు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



శాయంపేట: 18ఏళ్ల పైబడిన ప్రతిఒక్కరు ఫారం-6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవాల ని తహశీల్దార్ సుభాషిణి అన్నారు. మండల పరిధి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్లలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపును శనివారం ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదు కోసం స్పెషల్ క్యాంపులు ఈనెల 26, 28, సెప్టెంబర్ 2,3లలో పోలింగ్‌స్టేషన్లలో నిర్వహించబడుతుందని, బిఎల్వోలు, సూపర్‌వైజర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. తప్పుల సవరణకు ఫారం-8, జాబితా నుండి తొలగింపుకు ఫారం-7, ఓటర్ నమోదుకు ఫారం-6 నింపి బిఎల్‌ఓలకు అందజేయాలని అన్నారు.

జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దిలీప్



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పర్వతగిరికి చెందిన పుల్లూరు దిలీప్ ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి నియమించారు. గతంలో దిలీప్ ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్‌గా, జనరల్ సెక్రెటరీగా, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గా పని చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హరితహారంతో రాష్ట్రం సస్యశ్యామలం : ఎమ్మెల్యే చల్లా







నవతెలంగాణ-సంగెం

గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం హరితహారం అమలుతో సస్యశ్యామలంగా విరాజిల్లుతుందని, సమద్ధిగా వర్షాలు పడుతున్నాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని కుంటపల్లి బహత్ పల్లె ప్రకృతి వనంలో హరితహారంలో భాగంగా కోటిమొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలునాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాలు,నగరాలు పచ్చగాఉండేందుకు,ఆహ్లాదకర వాతావరణం అంతటా విస్తరించేలా తెలంగాణ ప్రభుత్వం కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చే పట్టిందన్నారు.రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచడానికి,వక్ష సంపదను పెంచేందుకు వర్షాకాలంలో కోట్లాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామూహి కంగా ఒక మహాయజ్ఞంలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకంలో భాగంగా రైతులు వారి పొలాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.

జీవ వైవిధ్యానికి బలమైన పునాదులు వేసిన ప్రభుత్వం ప్రపంచ రికార్డు వైపు దూసుకుపోతున్నదని, ఈ మహోత్తరమైన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి, సర్పంచ్ కావటి వెంకటయ్య,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు,తహసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, డిఈ జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు, ఉపాధిహామీ అధికారులు,ప్రజాప్రతినిధులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవాళికి మనుగడ : గండ్ర జ్యోతి

శాయంపేట : మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని పెద్ద కొడపాక, శాయంపేట గ్రామాల్లో శనివారం భారత వజ్రోత్సవాల ముగింపును పురస్కరించుకొని కోటి వక్షార్చన కార్యక్రమంలో భాగంగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అటవీ శాతం తగ్గిపోతుండడంతో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలను పెంచుతూ తెలంగాణను పచ్చని హరితవనంలా మారుస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఎడారిలా ఉన్న తెలంగాణ, ప్రస్తుతం పచ్చని వాతావరణంలో చెట్లతో కళకళలాడుతున్నాయని అన్నారు. మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. అనంతరం పెద్దకొడపాక గ్రామంలోని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ తల్లి ప్రమీల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం బారినపడి చికిత్స పొందుతూ ఇటీవల మరణించగా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి సందర్శించి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలియజేసి, నగదు ఆర్థిక సహాయం అందించారు. శాయంపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మారెపల్లి రంగు బాబు అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఆమె సందర్శించి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచ్ లు అబ్బు ప్రకాశ్ రెడ్డి, కందగట్ల రవి, ఎంపిటిసిలు మాచర్ల మంగమ్మ రవి, మేకల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్వతగిరి : మానవాళి మనుగడకు చెట్లు జీవనాధారం అని ఇస్లావత్ తండా సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మెగా ప్లాంటేషన్ లో కోటిమొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామం లో ఇస్లావత్ తండా పంచాయతీలో వారు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి భావి తరాల వారికి బహుమతిగా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, బర్ల రాజశేఖర్, భూక్య భాస్కర్, మూడుబాలు, మల్టీవర్కర్స్ రవీందర్, యాకు, రెడ్య, మేట్లు సురేష్, ఉమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం.. కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రం శివారులోని కెసిఆర్ కాలనీ (డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు)లో నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీడీఓ కిషన్, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, ఎంపీఓ తుల రామ్మోహన్, ఏపీఓ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, పార్టీ నాయకులు చందు రామ్, ఎండీ అక్బర్, ఐత గడ్డం కుమార్, పీరని వెంకన్న, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం కోటి మొక్కలునాటాలనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని హరితహారంలో భాగంగా చేపట్టారు. మండల కేంద్రంలోని ఫిల్టర్ బెడ్ వద్ద చేపట్టిన కోటి మొక్కల నాటే కార్యక్రమంలో మండల ఏపీడీ సాయిచరణ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటిన మొక్కలను వాచర్ల సహకారంతోనే కాపాడాలని సూచించారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగంగా ప్రభుత్వం కోటి మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. గతంలో చేపట్టిన హరితహారం కార్యక్రమాల వలన రాష్ట్రంలో పచ్చదనం పెంపొందిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమనవాని, ఎంపీ ఓ రవి,ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, పంచాయతీ కార్యదర్శులు సుప్రజ, సుధాకర్ రాంబాబు, అబేద బేగం, వరుణ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

'గుప్పెడు బియ్యం-బుక్కెడు బువ్వ' అభినందనీయం

వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

వద్ధాప్యంలో తల్లిదండ్రులకు తిండి పెట్టడానికి, విద్యార్థుల్లో సేవా దృక్పథం అలవర్చడానికి రూపొందించిన గుప్పెడుబియ్యం బుక్కెడు బువ్వ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని వరంగల్ జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూల్ లో పాఠశాలలో చదువుతున్న ప్రతివిద్యార్థి ప్రతి సోమవారం గుప్పెడు బియ్యాన్ని తమ ఇంటి నుండి తీసుకొని వచ్చి పాఠశాలలో నిలువ చేస్తున్నారు. నెలలో నాలుగు సోమవారాలు తీసుకువచ్చిన బియ్యాన్ని చివరి నాలుగో శనివారం రోజున పాఠశాల యజమాన్యం భోజనం తయారు చేసి గ్రామంలోని 50 మంది వృద్ధులకు విద్యార్థుల చేత భోజనవడ్డన కార్యక్రమం చేస్తున్నారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి హాజరై వద్దులకు భోజనాన్ని అందించారు.

విద్యార్థులతో సరదాగా మాట్లాడారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని పిల్లలకు సూచించారు. పాఠశాలకు మొదటిసారిగా వచ్చిన జడ్పీ చైర్ పర్సన్ జ్యోతిని ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రిన్సిపల్ వినీష్, ఉపాధ్యాయ బందం ఆషారాణి, సబిత, ధనిలాజ్, రజనీ, శైలజ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

సీఎం కెసిఆర్ నిరుపేదలకు వరమని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల పరిధిలోని 24 గ్రామాలకు చెందిన లబ్దిదారులకు రూ.1,20,500లు విలువ గల చెక్కులను అందజేశారు. కళ్యాణలక్ష్మి పథకంలో 21 లక్షల 2 వేల 436 విలువగల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఆడపిల్లలకు మేనమామల కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అందజేస్తూ ఆదుకుంటున్నారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఎంపిటిసి బత్తిని రజని సత్యం, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షోభం నుండి సంపదలోకి మత్స్యకారుల కుటుంబాలు : ఎంపీపీ



నవతెలంగాణ-రాయపర్తి

గత ప్రభుత్వాలు మత్స్యకారుల వత్తిని విస్మరించడంతో వారి బతుకులు సంక్షోభంలోకి నెట్టబడ్డాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కెసిఆర్ పాలనలో చేపట్టిన మిషన్ కాకతీయపథకంతో చెరువుల్లో పూడికలు తీసి.. గోదావరి జలాలతో నింపి.. ఉచిత చేప పిల్లలను అందించడంతో వారు సిరిసంపదలతో సంతోషంగా జీవిస్తున్నారని ఎంపీపీ జినుకు అనిమిరెడ్డి అన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం మత్స్యశాఖ జిల్లా అధికారి నరేష్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మంచి నీళ్ల చెరువులో ప్రభుత్వం అందజేసిన ఉచిత చేపపిల్లలను వదిలారు.

అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మత్స్యకారుల అభివద్దే లక్ష్యంగా పని చేస్తున్నారని, ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్నారని అన్నారు. మత్స్యకారులు ఐక్యంగా ఉండాలని, అభివద్ధి సాధించాలని సూచించారు. ప్రభుత్వ మత్స్యకారులకు సబ్సిడీ వాహనాలు ఇవ్వడంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా పనిచేస్తుందని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి సారథ్యంలో మండలంలోని మత్స్యకారుల కుటుంబాలు మరింత ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్, సర్పంచ్ గారె నర్సయ్య ఎంపీటీసీ ఐత రాంచందర్, మత్స్యకార సొసైటీ నాయకులు పిల్లి కొమురయ్య, చెవ్వ యాకయ్య పూజారి సంతోష్, పిల్లి రవీందర్, సోడెపు శ్రీనివాస్, పిల్లి మల్లయ్య, ముద్రబోయిన బిక్షం, కుక్కల భాస్కర్, పూజారి రాజసాగర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా గుడుంబా విక్రయాలు -పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా నిర్మూలన కోసం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఓ దిక్కు ఆదేశాలు జారీ చేసింది.కానీ ఇందుకు భిన్నంగా ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. ఈ క్రమంలో గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.వివరాల లోకి వెళితే మండలంలోని చింత నెక్కొండ డబుల్ బెడ్రూం ఇండ్ల పరిసర ప్రాంతాల్లో, అలాగే చుట్టూ ప్రక్కల తండాల్లో గుడుంబా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.మండలం లోని దౌలత్ నగర్,కల్లెడ గ్రామ శివారులలో చుట్టూ ప్రక్కల ఉన్న తండాల్లో గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయి.కొద్ది రోజుల గుడుంబా నిర్వహిస్తున్న స్థావరాలను గుర్తించి కొద్ది రోజుల క్రితం పర్వతగిరి పోలీసులు తనిఖీలు చేశారు.అయినప్పటికీ కొన్నిరోజులు నమ్మించి మళ్ళీయథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం తోనే గుడుంబా మళ్ళీ గుప్పు మంటోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఎంతో మంది గుడుంబా సేవించి తమ ప్రాణాలు కోల్పోతున్నారు. చింత నెక్కొండలో ఇప్పటికీ ముగ్గురు గుడుంబా మహమ్మారి కారణంగా మృతి చెందారు.ఇప్పటికే మరోవైపు గ్రామాల్లో పుట్ట గొడుగులుగా బెల్ట్‌షాపులు పుట్టుకొచ్చినా అధికారులు మాత్రం ప్రభుత్వమే బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుంటే మేమేం చేసేది అంటూ తప్పించుకుంటున్నారని మహిళలు,ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గుడుంబా స్థావరాలను గుర్తించి దాడులు నిర్వహించాలని,అలాగే బెల్టు షాపులను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా కోటి వక్షార్చన కార్యక్రమాన్ని నడికూడ మండల కేంద్రంలో మొక్కలు నాటి జాతీయ జెండాల తో ర్యాలీ నిర్వహించిన నడికూడ మండల ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, సర్పంచ్ ఊర రవీందర్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు),సర్పంచులు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ బోట్ల సంధ్య రవి, కౌకొండ గ్రామ సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి, ఎంపీవో అఫ్జల్, కార్యదర్శి విద్యాసాగర్, గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు విద్యార్థినివిద్యార్థులు, కార్యకర్తలు, అధికారులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని రాయపురం రాంచంద్రు, కొల్లూరి వీరమ్మ శనివారం మతి చెందగా సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వరరావు వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించా రు. అలాగే మండల కేంద్రానికి చెందిన సంకినేని సంతోష్, వెన్ను సరోజన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగుజనార్థన్, పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు నాగుల బాబు, మాజీ ఎంపీటీసీ రాయపురం రమేష్, పార్టీ అధ్య క్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, యూత్ నాయకులు మాడుగుల అఖిల్, ముద్దెన రాహుల్, ఏడేల్లి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

1-10-2023 నాటికి వయస్సు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవలెనని స్థానిక తహసీల్దార్ వెంకటస్వామి శనివా రం తెలిపారు. ఓటరు నమోదు చేసుకోవడం కోసం సంబంధిత బూత్ లెవల్ అధికారులు, సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఈనెల 26, 27న, సెప్టెంబర్ 2, 3తేదీల్లో అందుబాటులో వుండి సేవలు అందించే దిశగా వుంటారు. ఇట్టి అవకా శాన్ని వినియోగించుకావాలని కోరారు.

బీసీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలో జరుగుతున్న బిసి రాజ్యాధికార గర్జన సభకు బీసీలు పెద్ద ఎత్తున రావాలని బీసీ రాజ్యాధికార సమితి జాతీయ అధ్యక్షుడు దాసు సురేష్ పిలుపునిచ్చారు. శనివారం కాశిబుగ్గలోని డీసెంట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ బీసీలపై కొనసాగుతున్న వివక్షతను కట్టడి చేసి వారిని రాజకీయంగా బలోపేతం చేసేందుకు కషి చేస్తామన్నారు. బీసీల పై రాజకీయంగా కొనసాగుతున్న అవమానాలు, వివక్షను దూరం చేయడానికి రాజకీయ పునరేకీకరణ చేసిబీసీలను బలమైన రాజకీయ శక్తి కేంద్రంగా తీర్చిదిద్దామన్నారు. బీసీల రాజకీయ నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి బీసీ రాజ్యాధికార గర్జన వేదిక అవుతుందని తెలిపారు..ఈదిశగా కార్యక్రమానికి పెద్దఎత్తున అన్ని సంఘాల బీసీనాయకులను కుల సంఘాల నాయకులను ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిసి రాజ్యాధికార గర్జన ఆహ్వాన కమిటీ చైర్మన్ ధర్మపురి రామారావు, ప్రతినిధులు సాంబరాజు ప్రభాకర్, అనిల్ చింతల, నాయిని భరత్, ఆడేపు నగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసం : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-ధర్మసాగర్

క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరిక ధృఢత్వం, సంపూర్ణ ఆరోగ్యం అందిస్తాయని అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్‌జీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈశ ఫౌండేషన్ నిర్వహిస్తున్న 15వ గ్రామోత్సవ క్రీడలను క్రీడాకారులు, వాలంటీర్ల ఉత్సాహం మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ క్రీడలను నిర్వహించాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమన్నారు. దానిని ఈశా ఫౌండేషన్ పర్యవేక్షణలో నిర్వహించడం చాలా శుభదాయరమని అన్నారు. మొదటి రోజు పురుషులకు వాలీ బాల్, మహిళలకు త్రోబాల్ విభాగంలో క్రీడలు జరగగా త్రో బాల్ విభాగంలో 16 జట్లు,వాలి బాల్ విభాగంలో 25 జట్లు నమోదు చేసుకున్నాయని తెలిపారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్, సీఐ శ్రీధర్‌రావు, తహశీల్దారు సదానందం, ఎంపిడిఓ జవహర్‌రెడ్డి, డిఐఈఓ అజ్మీరా గోపాల్,ఎన్హెచ్‌ఆర్సి, డబ్లూఈఓ ఉపాధ్యక్షులు లయన్ రాజేష్‌మంత, హెచ్ఎం సుమా దేవి,నిర్వహణ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని నారాయణపురం గ్రామ పరిధిలోని కంబాలకుంట తండాలో ప్రజ్వల్ ఎఫ్‌పిసిఎల్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్-బిసిఐ ప్రాజెక్ట్ రైతులకు శనివారం రైతు లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పి యూ మేనేజర్ హిమ వర్షిణి మాట్లాడుతూ పత్తి పంటలో వచ్చే చీడ పీడలు రసంపీల్చే పురుగులు, కాయతొలుచు పురుగుల ఆర్థిక నష్ట పరిమితి స్థాయిలను రైతులకు వి వరించి నియంత్రణపద్ధతులు పాటించాలని సూచించారు. అనంత రం నిషేధించిన పురుగు మందులను, గడ్డి మందులను, శిలీంద్ర నాశకాలను వాడరాదని స్థానికులచే తండాలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ డైరెక్టర్ బానోతు భద్రమ్మ, సంస్థ పియు మనేజర్స్ తీటి శ్రీధర్, వర్షిణి, సిబ్బంది మూడు వెంకన్న, జలగం సుజాత, కాగు శ్రీనివాస్, ఎరసాని మౌనిక, ప బ్బ వెంకట లక్ష్మీ, జంగా కోమల, తండా రైతులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాలపై వార్షిక ప్రణాళిక కమిటీ సమావేశం



నవతెలంగాణ-కోల్ బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జీఎం కార్యాలయంలో శనివారం ఎ.రవికుమార్ జీఎం (ఐ అండ్ పీఎం)కార్పొరేట్, ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులతో 2024- 25కు సంబంధించిన వార్షిక ప్రణాళిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయా గనులకు, ఓపెన్ కాస్ట్‌లకు కావాల్సిన యంత్రాలు, యంత్రసామాగ్రి, ఎలక్ట్రికల్ మిషనరీ సర్వీస్ కెపాసిటర్స్ , ప్లాంట్ , మిషనరీ పనిముట్లు, కావలసిన సదుపాయాల గురించి పలు సలహాలు, సూచనలు చేశారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించి సంస్థ పురోగతికి తోడ్పడాలని కోరారు. ఉపరితల, భూగర్భ గనులలో యంత్ర పరికరాలు అవసరం ఉన్నట్లయితే వివరాలు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఈసమావేశంలో డీవీ రామారావు డిజీఎం (ఐ అండ్ పీఎం) కార్పొరేట్, ఎస్.చక్రవర్తి డిజీఎం (ఈ అండ్ ఎం), రామకృష్ణ ఎస్ ఈ (కార్పొరేట్), కవీంద్ర డిజీఎం (క్వాలిటీ), కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ ఎన్‌వీ రావు, రామకృష్ణారెడ్డి డిజీఎం (ఏరియా వర్క్ షాప్)తదితరులు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-గణపురం



నేడు గణపురం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం జరగనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసిం హారావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ రూరల్ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆశీస్సులతో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించారన్నారు. నేడు మండల కేం ద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం జరుగుతుందని తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంక టరమణారెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యుడు పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి , జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని , జిల్లా చైర్మన్ గ్రంథాలయ సంస్థ, రైతు బంధు సమితి నాయకులు హాజరవ ్తున్నారన్నారు. ఈకార్యక్రమానికి మండలంలో ఉన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై తమ ప్రమాణస్వీకారోత్సవాన్ని తిలకించి నూతన కమిటీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

దుద్దిళ్ల పోరాట ఫలితమే కాటారం రెవెన్యూ డివిజన్



నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పోరాట ఫలితమే కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అడుగులు పడ్డాయని మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ లు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు 2019 జూన్ 21న సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభానికి వచ్చిన నేపథ్యంలో మేడిగడ్డ వద్ద ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కాటారం, మల్హర్ రావు, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాలను కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించినట్లుగా గుర్తు చేశారు.కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తోపాటు ప్రజలు గట్టిగా విజ్ఞప్తి చేయడంతో కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రిన్స్ పాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ శు క్రవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని చెప్పారు.ఇందుకు ఎమ్మెల్యే దుద్దిళ్లకు, సీఎం కేసీఆర్ కు, ఉన్నతాధికారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత ప్రజల సమస్యలపై జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, కాటారం రెవెన్యూ డివిజన్ కావడంతో ఈప్రాంత ప్రజలకు దూరభారం తగ్గనుందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపీటీసీ ఏనుగు నాగరాని, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, రమేష్, సర్పంచ్ శనిగరం రమేష్, ఉప సర్పంచ్ చెంద్రయ్య, జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, కేశారపు చెంద్రయ్య, అశోక్ రావు, మొగిలి,శివ కుమార్, గట్టయ్య, సమ్మయ్యలు పాల్గొన్నారు.

భూపాలపల్లి డీఎస్పీని కలిసిన ప్రెస్ క్లబ్ అడ్‌హాక్ కమిటీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టులు కాకతీయ ప్రెస్ క్లబ్ నూతన అడ్‌హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమిటీని వారికి పరిచయం చేయగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకమని ప్రజా సంక్షేమంలో జర్నలిస్టులు అందరు పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ మంతెన సమ్మయ్య, కో-కన్వీనర్ భూమిరెడ్డి, సభ్యులు మురళి, శ్రీనివాస్, పాలకుర్తి మధు, ఇమ్రాన్, బెజ్జంకి సాంబమూర్తి, మారెపల్లి చంద్రమౌళి, మాదాసు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

మహదేవ్‌పూర్ హెల్త్‌క్యాంపును సందర్శించిన వైద్యాధికారి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ పూర్ మండలంలోని అం బట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సూరారం గ్రామం ఎస్టీ కాలనీలో మెగా మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎస్టీకాలనీలో ఉన్న ఇండ్లలో ప్రతి ఇల్లును సందర్శించి. డోర్ మార్క్ చేస్తు చేయడం జరిగింది. గ్రామములో జ్వరము, ఒంటినొప్పులు, సర్ది, జలుబు, దగ్గు, లాంటి లక్షణాలు ఉన్నవారికి పరీక్షించి మందుల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రమోద్, సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ రమేష్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ మస్కుకలి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ ఎస్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత: ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం దశాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో ఎమ్మెల్యే గండ్ర మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమం చేపట్టిందని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం ఆకుపచ్చ తెలంగాణ ధ్యేయంగా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజే కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో, మునిసిపల్ పట్టణ పరిధిలో పాలకవర్గం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి హరిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని హరిత నిధి ఏర్పాటు చేసి, పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అందరూ మొక్కలు నాటి భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించే విధంగా పర్యావరణను పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, స్థానిక కౌన్సిలర్ బద్ది సమ్మయ్య బీఆర్ఎస్ నాయకులు అల్లూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీతో మత్స్యకార కటుంబాలకు లబ్ధి: జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



లక్నవరం చెరువులో ఉచిత చేప పిల్లల విడుదల

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉచిత చేప పిల్లల పంపిణీతో మత్స్యకార కటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ములుగు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం చెరువులో శనివారం ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి ఉచిత చేప పిల్లల్ని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో తెలంగాణలో 1.98 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా రాష్ట్రంలో మత్స్య సంపద ఉత్పత్తి 4.24 లక్షల టన్నులకు పెరిగిందని వివరించారు.ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీతో రాష్ట్రంలోని 3.76 లక్షల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూ రుతుందని వెల డించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలోని దాదాపు అన్ని నీటి వనరులు జలకళను సంతరించుకున్నాయి. దీంతో చేప పిల్లల విడుదలకు పరిస్థితులు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. ఈ ఏడాదీ భారీ స్థాయిలో మత్స్య సంపద ఉత్పత్తి అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అల్లం రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎం పీపీ సూడి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, బుసాపురం సర్పంచ్ సిం గం శ్రీలత, జిల్లా అధికారులు శ్రీపతి, కో ఆప్షన్ సభ్యులు బాబర్, లక్నవరం చెరువు సొసైటి చైర్మన్ పులుగుజ్జు వెంకన్న, ఉపసర్పంచ్ బేతి దేవి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణ ఉంటేనే మానవ జన్మకు, మనుగడ సాధ్యమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం తెలంగాణకు హరితహారం లో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని జాకారం గ్రామం లోని మినీ గురుకులం ఆవరణంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవీలతో కలసి మొక్కలను నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ కవర్ పెంచేందుకు 2015లో తెలంగాణకు హరిత హారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. భూమిపై ఉన్న సమస్త ప్రాణులకు జీవాధారమైన ప్రాణవాయువు ఆక్సిజన్ ను చెట్లు అందిస్తాయని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా రాష్ట్రంలోనే 76 శాతం అటవీ ప్రాంతమని, 70లక్షల ఎకరాలలో విస్తీర్ణం కలిగివున్న ప్రాంతమన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కె.,సత్య పాల్ రెడ్డి, డీఆర్డిఓ నాగ పద్మజా, సీఈఓ ప్రసూన రాణీ, డీపీవో వెంకయ్య, డీడబ్లుఓ ప్రేమలత, ములుగు తహశీల్దార్ విజయ భాస్కర్, ఎంపీడీవో ఇక్బాల్, సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు చెరువుల మరమ్మత్తులు చేపట్టాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-ములుగు

భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, చెరువుల మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్ కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి లతో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. జిల్లా లోని 9 మండలాలలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, చెరువుల వివరాలను మండల స్పెషల్ ఆఫీసర్ లు వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖలకు ఇప్పటి వరకు మంజూరైన పనులలో వేగం పెంచాలని, అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈసమావేశంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, ఆర్డీవో కె.సత్యపాల్ రెడ్డి, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, కో ఆప్షన్ మెంబర్లు, ఎంపీటీసీలు, మండల ప్రత్యేక అధికారులు, నేషనల్ హైవే, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఈఈలు, డిఈలు, ఏఈలు, ఈడిఎం, తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ గుడి లో ఎమ్మెల్యే సీతక్క పూజలు

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం మల్లంపల్లి, మంచినీళ్ళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ గుడి లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ రవి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్, కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాద శ్యామ్ రావు, జిల్లా నాయకులు డాక్టర్ రవిబాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎంపీటీసీ మవురపు తిరుపతిరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి కాగితేజు దేవేంద్ర చారి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జూ, జిల్లా నాయకులు చిట్టి రెడ్డి రామిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చందా రాము, యూత్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల అనిల్ రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, నూనెటి అయిలయ్య కొలిపాక శ్రీను, నాగుల శ్రీకాంత్, పొనుగోటి రవి, పల్లె పాపిరెడ్డి, కొంగరి నరేందర్, అంకం మహేందర్, పర్వత శ్రీను, ఇటుకల కరుణాకర్, షాపూర్ మహేందర్, ఇటుకల రాజు, కొంగరి పైడి, మంద కుమార్, అయిత బద్రి, మంద చింటూ, లద్దునూరి రాజశేఖర్,రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్



నవతెలంగాణ-ములుగు

స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం స్పెషల్ సమ్మరీ రివిజన్-2023, రెండవ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత బాలికల పాఠశాల (పోలింగ్ కేంద్రం) లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరు జాబితాతో బూత్ స్థాయి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ఓటరు జాబితాలో అభ్యంతరాలు సెప్టెంబర్ 19 లోపు తెలుపవచ్చని, నూతన ఓటరు దరఖాస్తుకు సైతం పోలింగ్ కేంద్రం వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని , ప్రత్యేక ఓటర్ నమోదు సెంటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఆగస్టు 27 సెప్టెంబర్ 3 , 4 తేదీలలో సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలి పారు. ఈకార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఎలక్షన్ సెల్ డిటిలు విజయ్, అనిజ్ ఫాతిమా, బిఎల్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణపాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ప్రారంభం

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీకష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కేంద్రాన్ని ప్రారంభించారు. పాల సేకరణ పాల విక్రయాలు జరుగుతాయన్నారు. ప్రజలు రైతులు పాల ఉత్పత్తిదారులు ఈ పాల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకష్ణ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడు మామిండ్ల రామ్మోహన్. ఉపాధ్యక్షులు గోళం రవీందర్. గౌరవ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి. ప్రధాన కార్యదర్శి కొయ్యల శంకర్. కార్యవర్గం సభ్యులు దయ్యాల భద్రయ్య, దయ్యాల మల్లయ్య. మార్క మొగిలయ్య, తడక సాంబయ్య, గోరింటాకు శేషగిరిరావు, ఆరెల్లి సమ్మయ్య, మామిళ్ల మల్లికార్జున్, పసునూటి శంకర్, తంగళ్ళపల్లి లింగయ్య, కర్రె కొమురయ్య, యాటకార సాంబయ్య, మైదానం లింగయ్య, బండి సమ్మయ్య వంగ రవి, బీఎంసీ ఇన్‌ఛార్జ్ దుర్గం తిరుపతి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సీతక్క ఆర్థికసాయం



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం లోని బండారుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జంజిరాల దేవయ్య సతీమణి జంజిరాల బతుకమ్మ, మెడిషెట్టి రాకేష్, ఒద్దుల రాజేందర్, కాసార్ల మల్లయ్య లు ఇటీవలే మరణించగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, మాజీ సర్పంచ్ కక్కెర్ల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజన్న, వార్డు సభ్యులు చుంచు రవి తో పాటు యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశాకార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలి: సీఐటీయూ



నవతెలంగాణ-వెంకటాపురం

ఆశాకార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటీయూ అధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈసందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కట్ల నరసింహచారి, వ్యాకాస జిల్లా నాయకులు కుమ్మరి శ్రీనులు హాజరై మాట్లాడారు. వర్కర్స్‌కు కనీస వేతనాలు నెలకు రూ.26000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న ఆశాలను ఎఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గ్యానం వాసు, ఆశా వర్కర్స్ మండల నాయకులు గుమాసు నాగమణి, వాసం ఉష, బొగ్గుల గంగాభవాని, ముత్తునూరి పూర్ణ, గుండారపు అంజలి, శేల పాప, సిఐటియు మండల నాయకులు జనగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు వంట సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

టీడబ్ల్యూ జేఏసీ ఐటీడీఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా సంభవించిన వరదలకు తీవ్రంగా నష్టపోయిన ప్రాజెక్ట్ నగర్, తప్పమంచ గ్రామాల 74 బాధిత కుటుంబాలకు రూ.70,000 రూపాయల విలువైన వంటసామాగ్రి (అల్యూమినియం బకెట్ -1, వంటపాత్రలు -2, అన్నం పల్లాలు -2, గరిటలు - చెంబు -1, చాప -1) అందజేయడం జరిగింది. ఇట్టి సామాగ్రిని ఆశ్రమ పాఠశాలల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడబ్ల్యూ జేఏసీ స్టేట్ చైర్మన్ ఎల్.శ్రీరాములు, ఐటీడీఏ స్థాయి చైర్మన్ కె.శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ కె.చెంచయ్య, కోచైర్మన్ జె.రవి, ప్రధానోపాధ్యాయులు ఎం.నాగేశ్వర్‌రావు, కల్తి శ్రీనివాస్, ఎసిఎంఓ కె.రవీందర్, పీ గాంగు, బి.సాయిబాబా, డి.రేవతి, వి.సారంగపాణి, పులసం శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళిత కాలనీ గ్రామ సమస్యలు పరిష్కరించాలి: సీపీఎం



నవతెలంగాణ-వాజేడు

వీధి లైట్లు లేక చీకటి పడితే అంధకారంలో భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మంటూ కాలం వెల్లదీస్తున్నామని, తమ గ్రామం లో వీధి లైట్లు, అంతర్గత రోడ్లు, మంచి నీటి సమస్య, పారిశుద్యం, తదితర సమస్య లతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నామని, సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ అధికారిని, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్నా పట్టించు కోవడం లేదని, వాజేడు మండలం మొరుమూరు పంచాయతీలోని దళిత కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు మాత్రం ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు. కానీ మాసమస్యలపై పట్టించుకోవడం లేదని, ఉపాధి హామీలో పనులు చేపించుకొని, సం వత్సరాలు గడుస్తున్నా అధికారులు ఉపాధి హామీ డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఆరోపించారు. వర్షాకాలం సమయం లో పారిశుధ్య పనులు నిలిచి పోయినప్పటి నుండి నేటి వరకు గ్రామంలో ఒక్క రోజు కూడా బ్లీచింగ్ చల్లిన పరిస్థితి లేదని, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు మా గ్రామం పంచాయతీ పరిధిలో లేనట్లుగా వ్యవహారిస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మొరుమూరు పంచాయతీ లోని ప్రగళ్లపల్లి దళిత కాలనీ గ్రామంలో సీపీఎం నాయకులు పర్యటించారు. గుర్తించిన సమస్యలను పంచాయతీ అధికారులు త్వరితిగతిన పరిష్కారించాలని, లేని పక్షం లో సీపీఎం పార్టీ ఆధ్వ ర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ళ చిట్టిబాబు, మండల నాయకులు దామోదర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సై అభినవ్‌ని సన్మానించిన బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలానికి నూతనంగా బదిలీ పై వచ్చిన ఎస్సై మ్యాక అభినవ్ ని బీఎస్పీ మంథని నియోజక వర్గ అధ్యక్షుడు రామిల్లా రాకేష్,నియోజక ఇంచార్జీ కందుగుల రాజన్న అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్సై అభినవ్ నీ శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా, అంబేత్కర్ సంగం మండల అధ్యక్షుడు మహేందర్, సెక్రార్ అధ్యక్షుడు బీరెళ్ళి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొద్దుగొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ శశాంక తనిఖీ చేశారు.పాఠశాల ఉపాధ్యాయుల వివరాలను విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో విద్యార్థులు ఎంత మంది ఉన్నారు..? వారు ఏ పాఠశాలలకు వెళుతున్నారు..? అని ప్రశ్నిస్తూ అందుకు గల కారణాలు విశ్లేషిస్తూ తల్లిదండ్రులతో మాట్లాడాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. పిల్లలచే తరగతి గదిలో వారి పేర్లను తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో వ్రాయించారు. పిల్లలను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మనఊరు మనబడి కార్యక్రమం అమలు చేస్తూ విద్యార్థుల వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఓ సన్యాసయ్య, తహసీల్దార్ అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

బేస్ క్యాంప్ ఉద్యోగులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి



నవతెలంగాణ-కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారం మండలాల పరిధిలో అటవీ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, డ్రైవర్లు, బేస్ క్యాంప్ సిబ్బందికి నేరుగా ప్రభుత్వమే జీతభత్యాలు అందించాలని బేస్ క్యాంప్ సిబ్బంది అధ్యక్షుడు పరమేష్ డిమాండ్ చేశారు. శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కొత్తగూడ ఎఫ్ఆర్ఓకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా ఇవ్వడం వల్ల టైంకు జీతాలు రాక కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వాచర్లకు ఇచ్చే వేతనం కంటే కూడా తక్కువగా ఉందని తెలిపారు. చాలీచాలని వేతనంతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బేస్ క్యాంప్ సిబ్బందికి తప్పకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బేస్ క్యాంపు సిబ్బంది శివ, రామ్ ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదును పక్కాగా చేపట్టాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్ల నమోదు ప్రక్రియను పక్కాగా చేపట్టేందుకు గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం మహబూబాబాద్ మండలం సండ్రాల గూడెం గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాన్ని సందర్శించి కలెక్టర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని దరఖాస్తులను పరిశీలిస్తూ నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఓటు నమోదు చేయాలన్నారు. ఓటర్ నమోదు తీరును రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరంలో నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోనడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదే విధంగా మృతుల ఓట్ల తొలగింపు పై సమగ్ర పరిశీలన చేపట్టాలని ధ్రువీకరణ పత్రం ఒక్కటే ప్రాతిపదిక కాదన్నారు. కుటుంబాలలోని వారందరూ ప్రస్తుతం ఉన్నారా..? వారందరికీ ఓటు హక్కు ఉన్నదా..? ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లయితే అక్కడ ఓటు హక్కు పొందారా..? వివరాలు సేకరించాలన్నారు. ఓటు హక్కు పొందకపోతే ఓటు హక్కు పొందాలని అవగాహన పరుస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సన్యాసయ్య తహసీల్దార్ ఇమ్మానియెల్ ఉన్నారు.

బొద్దుగొండలో ఓటర్ల నమోదు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

గూడూరు : మండలంలోని బొద్దుగొండ గ్రామంలో ఓటర్ నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంక సందర్శించారు స్వయంగా నూతనంగా దరఖాస్తు చేసుకుంటున్నా యువతీ యువకుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని దరఖాస్తులను పరిశీలిస్తూ నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఓటు నమోదు చేయాలన్నారు. 18 సంవత్సరంలో నిండిన మహిళ, యువత ఓటు హక్కు నమోదు చేసుకొనడంతో ఓటర్లను కలెక్టర్ అభినందించారు. తోటివారిని కూడా ఓటు హక్కు పొందే విధంగా కృషి చేయాలన్నారు. అదే విధంగా కుటుంబాలలోని వారందరూ ఓటు హక్కు కలిగే విధంగా అవగాహన పరుస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్డీఓ సన్యాసయ్య, తహసీల్దార్ ఎమ్.అశోక్ కుమార్లు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణకే ప్రభుత్వం ప్రాధాన్యత

కోటి వృక్షార్జన కార్యక్రమం భావితరాలకు స్ఫూర్తి నివ్వాలి

కలెక్టర్ శశాంక, డీఎఫ్ఓ రవికిరణ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-గూడూరు

అడవుల పరిరక్షణకే ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపడుతుందని, కోటి వృక్షార్జన కార్యక్రమం భావితరాలకు స్ఫూర్తి నివ్వాలని స్వతంత్ర భారత వజ్రోత్సవంలో కోటి వృక్షార్జన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి రవి కిరణ్లు అన్నారు స్వతంత్ర భారత స్వర్ణోత్సవ కోటి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇచ్చిన పిలుపు మేరకు శనివారం గూడూరు మండలం అప్పరాజుపల్లి పరిధి అటవీ క్షేత్రంలోని జగన్నాయకుల గూడెం అటవీ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానుకోటను మ్రానుకోటగా చూడాలని ఉందని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలలోని నాలుగు మున్సిపాలిటీలలో 36శాతం అనగా మూడు లక్షల 20 వేల ఎకరాలు అడవి ఉండాలని జిల్లా ఏర్పడే నాటికి లక్షకు పైగా భూములు ఆక్రమణకు గురికాబడి 30శాతం అటవీని కోల్పోవడం జరిగిందన్నారు .రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 24 శాతమే అడవి ఉండటంతో 8 విడతలుగా హరితహారం చేపట్టి సుమారు 40 లక్షల మొక్కలు నాటుకోవటం జరిగిందన్నారు. మొక్కలను నాటడమే కాదని సంరక్షించుకోవడంలోనే మనపై బాధ్యత ఉందన్నారు. వర్షాలు కురవాలన్నా, పంటలు పండాలన్న అడవి ఉండి తీరాలన్నారు. జిల్లాలోని కేవలం 3 మండలాలైన కొత్తగూడ, గంగారం, బయ్యారంలలోనే మాత్రమే అడవులు ఉండటంచే అధిక వర్షాలు పడుతున్నాయని తెలియజేశారు. ఆస్తి అంటే సముపార్జించింది కాదని ప్రకృతి ప్రసాదించేదే నిజమైన ఆస్తి అన్నారు.ప్రపంచంలోని కెనడా వంటి దేశంలో ప్రతి వ్యక్తిపై ఆరువేల చెట్లు ఉంటాయని తెలియజేశారు. 2008 సంవత్సరం నుండి 2010 వరకు మొదటి దఫాగా 26 వేల అటవీ హక్కు పత్రాలను అందిస్తే తెలంగాణ ప్రభుత్వం రెండవ విడతగా 25 వేల మంది రైతులకు 70 వేల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు అందించి వారు సాగు చేసుకుంటున్న భూములకు భద్రత కల్పించిందన్నారు. 9 మండలాలలోని 150 గ్రామ పంచాయతీల లో గల 120 ఆవాసాలలో పోడు సాగు చేసుకుంటూ ఉన్న గిరిజన రైతులను యజమానులుగా చేసిందన్నారు.11 హెక్టార్లలో 12 వేల మొక్కలు అటవీ శాఖ నాటగా రెండు మీటర్ల ఎత్తు ఎదిగి ఉన్నాయన్నారు.

మొక్కలు నాటే కార్యక్రమాన్ని సాంప్రదాయంగా చేపట్టాలి...

మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంప్రదాయంగా చేపట్టాలని పిల్లలకు చిన్నతనం నుండే అలవాటుగా చేయాలని, నిరంతరం మొక్కలు నాటుతూ అడవుల పరిరక్షణకు కృషి చేసిన వారమవుతామన్నారు. భూసార పరిరక్షణతో పాటు కార్బన్ డయాక్సయిడ్ తీసుకొని జీవనానికి ఆక్సిజన్ అందిస్తుందని తెలియజేయాలన్నారు.

అడవుల పరిరక్షణ అందరి బాధ్యత : జిల్లా అటవీశాఖ అధికారి రవి కిరణ్

అడవుల పరిరక్షణ అందరి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్ అన్నారు.హరితహారం కార్యక్రమాన్ని ఎనిమిది విడతలుగా చేపట్టడం జరిగిందని 9వ విడత కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 253 కోట్ల మొక్కలను నాటామని 14,864 నర్సరీలలో మొక్కలు ఉన్నాయని 19 పల్లె ప్రకృతి వనాలు 2వేల బహత్ పల్లె ప్రకృతి వనాలు ఉన్నాయని 13 లక్షల ఎకరాలలో అడవిని పునరుద్ధరించామన్నారు. ఒక లక్ష అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టగా 12 వేల మొక్కలు మల్టీ లేయర్గా చేపట్టామని తద్వారా 6.8% అడవుల శాతం పెరిగిందన్నారు. 9వ విడతలో 4 .50 లక్షల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, ఎంపీపీ సుజాత వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్, గూడూరు అటవీ శాఖ అధికారి బి.సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్కా లక్ష్మణరావు, జగన్ నాయకులగూడెం గ్రామ సర్పంచ్ రామ్మూర్తి, ఈజీఎస్ ఏపీవో బన్సీలాల్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ముందంజ

జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ ఎల్లప్పుడూ ముందజలో ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మిర్యాల సతీష్ రెడ్డి, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక సభ్యులు ప్రతి ఒక్కరూ సంఘానికి పునాది అన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం, సభ్యత్వ నమోదులోను పీఆర్టీయూ అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు. అతి త్వరలోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు, ఐఆర్, పీఆర్సీ అమలు కోసం పీఆర్టీయూ బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్, రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ రెడ్డి, సోమయ్య, జిల్లా బాధ్యులు యాకూబ్ పాషా, అంజయ్య, రాజేష్ కుమార్, శ్రీను, నరేందర్ రెడ్డి, కవిరాజు పాల్గొన్నారు.

ఆట, పాటలను అవమానించిన కృష్ణారెడ్డి ఖబర్దార్

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుకు ఫిర్యాదు



నవతెలంగాణ-లింగాలఘనపురం

దళిత జాతి ఆట-పాటలను అవమానించిన కృష్ణారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఈసందర్భంగా గండి యాదగిరి, శ్రీవారి మాట్లాడుతూ మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన వేముల కృష్ణారెడ్డి అనే వ్యక్తి అగ్రకుల అహంకారంతో అనాది కాలంగా వస్తున్న మాదిగ దండోరా డప్పు చప్పులను అవహేళన చేస్తూ తప్పుడు మార్ఫింగ్ వీడియోలతో పైశాచిక ఆనందం పొందుతూ సామాజిక మధ్యమాలలో వైరల్ చేసిన సందర్భంగా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఈ సమాజాన్ని మేల్కొల్పే గొప్ప నాదం డప్పుకల అవమానపరిచే రీతిన వ్యవహరించిన కృష్ణారెడ్డి అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగంగా దళిత జాతికి క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో 100 చెప్పులు 1000 డప్పులు గళమెత్తడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో హరికృష్ణ, రవి, విజయ్, కుమార్, ఎల్లయ్య భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

గొర్రెల యూనిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని కొల్లాపూరం గ్రామంలో గొర్రెల యూనిట్లను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శనివారం పంపిణీ చేశారు. 12 యూనిట్లు రాగా వారికి స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా యూనిట్లను అందజేశారు. యాదవ కులస్తులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, స్థానిక సర్పంచ్ పిన్నింటి సుధాకర్ రావు, ఎంపీటీసీ గుర్రం కవిత, మండల అధ్యక్షులు వేం వెంకటకష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి, నూకల సురేందర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, సీనియర్ నాయకులు జిల్లా యాకయ్య, కటార్ సింగ్, సంపత్ రావు, యాదవ సభ్యులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లను పూడ్చిన ఆటో డ్రైవర్లు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్/లింగాలఘనపురం

జనగామ నుండి జీడికల్ వెళ్లే దారిలో కళ్లెం నుండి సిరిపురం వరకు రోడ్డు అంతా గుంతలమయంగా మారింది.శనివారం కళ్లెం గ్రామానికి చెందిన స్నేహ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఆ దారిలో ఉన్న గుంతలను పూడ్చారు. తమ తమ వాహనాల్లో మట్టిని, మొరాన్ని తీసుకువచ్చి గుంతలను పూడ్చారు. ప్రభుత్వం స్పందించాలని ఈ రోడ్డును బాగు చేయాలని నినాదాలు చేశారు. జిల్లా కలెక్టర్, అధికారులు ఈ రోడ్డుపై ప్రత్యేకమైన దృష్టి చారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా బాలసదన్ : నాగవాణి



నవతెలంగాణ-చిన్నగూడూరు

బాలసదన్ అనాథ పిల్లలకు అండగా ఉంటుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగవాణి అన్నారు. మండల కేంద్రానికి చెందిన ఝాన్సీ బాలసదన్ ఆశ్రమం హైదరాబాదులోనే ఉంటు ఇంటర్ సెకండియర్ చదువుతుందని తెలిపారు.చాలారోజుల తర్వాత శనివారం తన నానమ్మనీ చూడడానికి తీసుకువచ్చామన్నారు. ఝాన్సీ తన నిర్ణయంతో నానమ్మ దగ్గరే ఉంటానంటే ఉంచుతామని లేదంటే మాతోనే ఆశ్రమముకు తీసుకెళ్తామన్నారు. బాలసదన్ అనాథ పిల్లలకు చేయుతగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డేవిడ్, ప్రొటెక్షన్ ఆఫీసర్ వీరన్న, నరేష్, రమేష్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సుగుణ ఉన్నారు.

ఉచిత చేప పిల్లలతో ఆర్థిక పరిపుష్టి : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్ఘన్పూర్

రియల్ ఎస్టేట్ పేరిట చెరువులు, కుంటలు అన్యాక్రాంతమవుతున్నాయని, గ్రామాల్లో చెరువులకు ఎఫ్టీఎల్ హద్దులు ఇరిగేషన్ శాఖ సాయంతో ఏర్పాటు చేసి, కాపాడితే ఊరు బాగుపడుతుందని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని, మన చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మత్స్య కార్మికులపై ఉందని శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డా. బండా ప్రకాష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలోని గార్ల కుంటలో శనివారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి లక్షా 68వేల చేప పిల్లల్ని వదిలారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ నీల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో ముదిరాజులు సంఖ్యాబలం ఎక్కువగా ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడినారని, మత్స్య సంపదనే ఆధారం చేసుకొని జీవిస్తున్న తమకు అధికారం కల్పించాలని, యాక్షన్, టెండర్లు గ్రామాల్లో రద్దు చేసి పూర్తి అధికారాలు మత్స్య కార్మిక శాఖకు అప్పగించారని ఒకవేళ టెండర్లు పిలిచే పరిస్థితిలో ముందస్తు నోటీసులు అందజేసి కమిటీ నిర్ణయించిన ధరనే అనుమతించాలన్నారు. ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘింస్తే పొరపాటు చేసినవా రవుతారన్నారు. మత్స్య కార్మికుల అభ్యున్నతికి వెయ్యికోట్లతో దాదాపు 62వేలమందికి టూ వీలర్స్, చాపల అమ్ముకునే దానికి 4 వేల మందికి త్రీ వీలర్స్, వెయ్యి మందికి పైగా ఫోర్ వీలర్స్ వాహనాలు అందించడమే కాకుండా 200 మంది మహిళల ఉపాధికి వీలుగా వాహనాలు 60శాతం సబ్సిడీ అందిస్తున్నామన్నారు. అర్హులైన నిరుపేద మత్స్య కార్మిక కుటుంబాలకు గృహలక్ష్మి పథకంలో అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింతగా ఎదగాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మత్స్య కార్మికులను ఆర్థిక, సామాజిక పురోగతి సాధించాలనే సదుద్దేశ్యంతో ఉచిత చేప పిల్లల పంపిణీ జరుగుతుందని, జిల్లాలో 8వ విడత మొదటిగా చిన్న పెండ్యాలలో ప్రారంభించామన్నారు. ఈకార్యక్రమంలో డీఎఫ్ఓ నాగులు, ఆర్డీఓ రామ్మూర్తి, తహశీల్దార్ సరస్వతి, చిల్పూర్ గుడి ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్రావు, కోఆర్డినేటర్లు ఆకుల కుమార్, పోలేపల్లి రంజిత్ రెడ్డి,ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీలగట్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, గోరంతల యాదగిరి, పల్లెబోయిన అశోక్ కుమార్, గోపాల్, గట్టయ్య, వెంకటయ్య, నాగేశ్వర్, రాజు, యాదయ్య, వెంకటయ్య, లక్ష్మి నారాయణ, రవికుమార్, కుమారస్వామి, రమేష్, ఉపేందర్, రాజయ్య, రాజన్‌బాబు,శ్రీనివాస్, రమ, యాదలక్ష్మి, పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ హరితహారం ఆదర్శం

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకోవాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

హరితహారంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కోటి వక్షార్చన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో గల సోమనాథ స్మతివనంలో జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యతో కలిసి కోటి వృక్షోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ హరితహారంలో చేపట్టిన కోటి వృక్షార్జన కార్యక్రమం అద్భుతమైనదన్నారు. హరిత తెలంగాణ తీర్చిదిద్దడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు.హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందని. సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాక ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందని తెలిపారు. ఇదంతా సీఎం కెసిఆర్ వల్లే సాధ్యం అయిందని తెలిపారు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7% గ్రీనరీ పెరిగిందని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ, డీఆర్డీఓ, అటవీ, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టి.లింగారెడ్డి డిమాండ్



నవతెలంగాణ-మహబూబాబాద్

సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుఎస్‌పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టి.లింగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, సమస్యల పరిష్కారనికై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేపట్టిన దశల వారీ పోరాట కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు1వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా యూఎస్పీసీ బాధ్యులు శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లింగారెడ్డి మాట్లాడారు. జూన్ 30 వ తేదీతో మొదటి వేతన సవరణ కమిషన్ గడువు ముగిసినందున రెండవ వేతన సవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, కమిషన్ సిఫార్సులు వచ్చేంతవరకు మధ్యంతర భృతి(ఐఆర్) చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని,కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూఎస్పీసీ రాష్ట్ర బాధ్యులు మల్లారెడ్డి, చాప బాబు మాట్లాడుతూ పెండింగులో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, ప్రతినెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని, ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయుల నియామకాలు చేయక, ప్రమోషన్లు బదిలీలు చేపట్టని కారణంగా అనేక పాఠశాలల్లో వేలాదిగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీకి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ జిల్లా బాధ్యులు శ్రీశైలం, భాస్కర్, కృష్ణమూర్తి, యాకూబ్, ప్రభాకర్, ఉపేందర్, విద్యాసాగర్, విజయకుమార్, వేంకటేశ్వర్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపె అవగాహన

వచ్చే నెల 2, 3 తేదీల్లో స్పెషల్ డ్రైవ్

తహసీల్దార్ కోడి చింతల రాజు



నవతెలంగాణ-నెల్లికుదురు

18 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు నెల్లికుదురు తహసీల్దార్ కోడి చింతల రాజు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఓటు హక్కు పై ప్రత్యేక ప్రచారంలో భాగంగా శనివారం కాచికల్, యర్రబెల్లిగూడెం, చిన్న నాగారం, నైనాల నల్లగుట్ట తండా, రాతిరాం తండ, నెల్లికుదురు పోలింగ్ కేంద్రాలను సందర్శించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో శనివారం ఆదివారం ప్రత్యేకంగా ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించిందని అన్నారు అంతే కాకుండా వచ్చే నెల 2, 3 వతేదీల్లోనూ ఓటు నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమిషనర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించిందని అన్నారు. శని, ఆదివారాలతోపాటు వచ్చే నెల 2,3 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటు నమోదుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దీనిలో భాగంగా మన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారు, 18 సంవత్సరాలు నిండిన వారు, ఈ ఏడాది అక్టోబరు 1కి 18 సంవత్సరాలు నిండేవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓటు మార్చుకోవాలనుకునే వారు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందా అని తెలిపారు. సంబంధిత అధికారుల వద్ద ఆయా దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం తెలిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రసన్న, రూటు సూపర్వైజర్లు, బూతు లెవెల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి ద్వారా పాలకుర్తికి బస్సు నడపాలి

మంత్రి ఎర్రబెల్లి చొరవ చూపాలి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శనివారం రోజున గూడూరు, తిరుమలగిరి ద్వారా పాలకుర్తికి వరంగల్ డిపో బస్సు నడపాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ డిపో నుండి పాలకుర్తికి నిత్యం పదుల సంఖ్యలో బస్సులు తిరుగుతున్నాయి అన్నారు. తిరుమలగిరి ప్రజలు హనుమకొండకు పోవాలంటే గూడూరు గాని, జనగామ వెళ్లాలంటే ఈ రెంటికి గాని నాలుగు కిలోమీటర్లు పోతే గాని బస్సు అందుబాటులో లేదని వారు అన్నారు. ప్రతినిత్యం హన్మకొండ నుండి పాలకుర్తికి వెళ్లే బస్సులలో ఉదయం 9 గంటలకు పాలకుర్తి నుండి గూడూరుకు ఒక ట్రిప్పు సాయంత్రం పూట గూడూరు నుండి పాలకుర్తికి ఒకటి ట్రిప్పు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని తిరుమలగిరి గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఉదయం పూట స్కూలు పిల్లలు గూడూరుకు వెళ్లాలన్న అత్యవసర పనుల మీద గ్రామ ప్రజలు బయటికి వెళ్లాలన్న తప్పనిసరి పరిస్థితుల్లో గూడూరుకు నడిచి వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలగిరి ద్వారా బస్సు నడిపినట్లైతే ఎక్కువ మంది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు గాను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తిరుమలగిరి గ్రామానికి బస్సు నడపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నం యాదయ్య, పోషబోయిన రవి, బక్క సంతోష్, చిన్నమల్ల రాజమ్మ, పెండ్లి పుష్పమ్మ, కేరళ సత్తయ్య, కోటికంటి ఎల్లగౌడ్, బోళ్ల బిక్షపతి, చెర్రీపల్లి రాములు, బోళ్ల పరిసరాములు, బక్క దర్శనం తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ అవార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్ అనే జాతీయ వార్షిక అవార్డుల కు అర్హులైన వారు నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఇందుకు సెప్టెంబర్ 30 తారీకు చివరి తేదీ అని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విపత్తుల నిర్వహణ రంగంలో అత్యుత్తమంగా, అద్భుతమైన సేవలందించిన అర్హులైన వ్యక్తులు సంస్థలు ఆన్లైన్లో పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. మిగతా వివరాల కోసం స్థానిక పౌర సంబంధాల శాఖ అధికారి సంప్రదించాలని కోరారు.

ప్రజా కళాకారులు పాటకు పదునుపెట్టాలి

ప్రజా నాట్య మండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు



నవతెలంగాణ-బయ్యారం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాకళాకారులు పాటకు పదును పెట్టాలని తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ నక్క సైదులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రజానాట్య మండలి 3వ మహాసభ దేవి ముకేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలు సంపదను సృష్టించే క్రమంలో శ్రమను మరచి పోవటానికి పేదల చెమట చుక్కలనుంచి పుట్టినదే పాట అని, మానవ మనుగడకు సాహిత్యం సంగీతం శ్రమను మరచి పోవటానికి ఉపయోగపడుతందన్నారు. స్వతంత్రం రాకముందు బ్రిటిష్, రజాకారులు పెట్టే బాధలను కళారుపాలతో ప్రజలను చైతన్య వంతులను చేయడంలో ప్రజానాట్య మండలి ప్రముఖ పాత్ర నిర్వహించిందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ, అవకాశవాద బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ఆట, పాటల ద్వారా ప్రజలని చైతన్య పరిచి రాబోయే కాలంలో ప్రజా సమస్యల పరిష్కరానికి ప్రజా కళాకారులు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శిగా ఇర్రి భాగ్యమ్మ కడారి విజయలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో కళాకారులు షాక్ అభిషేక్, పోలూరి గోవిందమ్మ, గోగు మరియమ్మ, సుగుణ, మహేష్, ఏసుమని, మండ రాజు తదితరులు పాల్గొన్నారు.

మీసేవ ఆపరేటర్లు తహసీల్దార్ కార్యాలయంలో వినతి



నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ రాష్ట్ర జేఏసీ తలపెట్టిన మీ సేవలను ఆదుకోండి అని కార్యక్రమంలో భాగంగా గూడూరు మండల కేంద్రంలోని మీసేవ ఆపరేటర్లందరూ పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు దేశి నరేష్, కోల శీను, నవనీత్, కొమురయ్య భాస్కర్లు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు



నవతెలంగాణ-గార్ల

నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడులు చేసి నిందితులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుద్దారం గ్రామంలో విశ్వసనీయ సమాచారం ప్రకారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 300 లీటర్ల బెల్లం పానకం, 9 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు తెలిపారు. నాటు సారా తయారీ చేస్తున్న నిందితురాలు భూక్య బద్రీ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ముదిరాజులను చిన్నచూపు చూస్తే ఊరుకోం

ముదిరాజుల సంఘం యూత్ మండల అధ్యక్షుడు దుస్సా యాకయ్య



నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్రంలో ముదిరాజులు ఎక్కువ సంఖ్య ఉన్నప్పటికీ ఒక అసెంబ్లీ స్థానం కూడా కేటాయించక పోవడం దారుణమని ఇలా చిన్న చూపు చూస్తే ఊరుకోమని ముదిరాజుల సంఘం మండల యూత్ అధ్యక్షుడు యాకయ్య, బత్తిని మల్లయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో స్థానిక సొసైటీ అధ్యక్షుడు కోలసోమయ్య అధ్యక్షతన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల పైగా ఉన్న ముదిరాజులకు కనీసం ఒక ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ఇటీవల ప్రకటించిన 115స్థానాల్లో ఒక్క స్థానం ముదిరాజులకు కూడ కేటాయించకుండ యావత్ ముదిరాజ్ జాతిని అవమానించడాన్ని నిరసిస్తూ ముదిరాజ్‌లకు సరైన స్థానాలను కేటాయించకపోతే బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బొందపెడతామన్నారు. ముదిరాజ్ నుండి ఎదిగిన బండ ప్రకాష్ ముదిరాజుల అభివృద్ధి కోసం ఎందుకు పోరాడుతలేవు అని ప్రశ్నించారు. నీవు కేసీఆర్‌తో పోరాడి కనీసం ఒక్క స్థానం అయినా కేటాయించే పరిస్థితులు లేవా అని వారు అన్నారు. నీవు కేసీఆర్ తో మాట్లాడి ఒక స్థానం కేటాయించే విధంగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లకుదురు మండల సొసైటి అధ్యక్షుడు కోల సోమన్న, వోయు జెఏసి కమిటి సభ్యులు తోట రమేష్, బత్తిని మల్లయ్య, కోల లక్షణ్ పాల్గొన్నారు.

ఈనెల 29న ఛలో జేఎన్‌ఎస్ మైదాన్

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 29న 'ఛలో మైదాన్" కార్యక్రమం హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నామని జిల్లా యువజన, క్రీడల అధికారి గగులోతు అశోక్ కుమార్ తెలిపారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, కబడ్డీ, హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్ క్రీడలు నిర్వహిం చనున్నట్లు చెప్పారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనుటకు హనుమకొండ జిల్లాలోని ఉత్సాహవంతులైన క్రీడాకారులు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ నందు 29 రోజున ఉదయం 10 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా సూచించినారు. మీ పేర్లను ఉచితంగా నమోదు చేసుకోబడును. పోటీలలో పాల్గొను క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డును తీసుకు రావలెను.

నేటి గద్దర్ యాది సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నర్సంపేట

నేడు నర్సంపేటలో గద్దర్ యాది సభను జయప్రదం చేయాలని ప్రజాసంఘాలు, రాజకీయపార్టీలు, విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. శనివారం పట్టణంలోని మేయిన్ రోడ్డుపై చేపట్టిన ర్యాలీ అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో యాది సభ ఐక్యవేదిక కన్వీనర్ జనగాం కుమారస్వామి మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ పీడిత ప్రజలను తన ఆటాపాటలతో మేల్కొల్పాడన్నారు. యాది సభకు కదిలొచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐనాయకులు అక్కెపెల్లి రమేష్, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి కల్లెపెల్లి ప్రణయదీప్ మాది, బీఆర్ఎస్ నాయకులు మండల శ్రీనివాస్, సీపీఐ(ఎం) నాయకులు హన్మకొండ శ్రీధర్, బీసీ సంఘాల నాయకులు డ్యాగల శ్రీనివాస్, బీఎస్‌పీ నాయకులు మాసారి రమేష్, కాంగ్రెస్ నాయకులు రాజు, ఎన్‌డీ నాయకులు సుమన్, లక్ష్మన్, ఏ.రాజు పాల్గొన్నారు.

పీడిత ప్రజల గుండెచప్పుడు గద్దర్

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్



నవతెలంగాణ-నెక్కొండ

పీడిత,తాడిత ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసినటువంటి ప్రజా బంధువు, నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించినటువంటి ప్రజాగొంతుక గద్దర్ మరణం భారత దేశానికి, అణగారిన వర్గాలకు తీరనిలోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో ప్రజా యుద్ధనౌక గద్దర్, లౌకిక ప్రజాస్వామ్య వాది జహీర్ అలీ ఖాన్ యాది సంస్మరణ సభ సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పంజాల రమేష్ మాట్లాడారు. గొంతులో గానం, కంఠంలో ప్రాణంఉన్నంతవరకు గద్దర్ పేద ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కార మార్గాన్ని ఎంచుకొని నిరంతర పోరాట శ్రామికుడిగా నిలిచాడని, ఆయన ఆలోచన విధానంతో వెన్ను తట్టి ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాది జహీర్ అలీ ఖాన్ సేవలు రేపటి తరం యువతకు ఆదర్శ్యంగా నిలుస్తాయన్నారు. ఆశయ సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి జీవించినటువంటి అమర జీవులు గద్దర్ ఆశయాలను కొనసాగించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు దామెర కష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మియాపురం గోవర్ధన చారి, సిపిఐ నాయకులు పర్వతం ఎల్లస్వామి, కనుకుల దేవపాల మైదం యాదయ్య, మనుబోతుల ఉప్పలయ్య, ఐలయ్య నీరటి రజిత, ఎండి ఫయాజ్, ముత్యాల శ్రీలత, సింగం వెంకటలక్ష్మి, వీరస్వామి, రాధా, సరిత తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల క్షేత్ర పర్యటనతో విషయ పరిజ్ఞానం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నాలుగోవ శనివారం నోబ్యాగ్‌డే సందర్భంగా పరకాలలోని అమరధామం, పోలీస్‌స్టేషన్, పోస్టఆఫీస్, సబ్ జైల్, న్యాయస్థానం, గ్రామపంచాయతీ కార్యాలయం, చర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విద్యార్థులతో సందర్శించారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థుల్లో విషయ అవగాహన సులభంగా అవుతుందని, ప్రత్యక్ష అనుభవంతో పొందిన విషయపరిజ్ఞానం శాశ్వతంగా గుర్తుంటుందనే ఉద్దేశంతో నో బ్యాగ్ డే సందర్భంగా పరకాల పట్టణంలోని తెలంగాణ అమరయోధుల త్యాగాలకు సంబంధించిన అమరధామం గురించి, పోలీస్ స్టేషన్‌లో పోలీసుల విధుల గురించి, పోస్ట్ ఆఫీస్ చేసేటటువంటి పనుల గురించి, జైల్లోఖైదీల జీవనవిధానం గురించి, న్యాయస్థానం గురించి విద్యార్థులకు ప్రత్యక్షంగా అనుభూతిని కలిగించడమే కాకుండా ఆయా ఆఫీసులలోనీ అధికారులను పిల్లలు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాకు సహకరించిన అధికారులకు, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల పక్షాన పాఠశాల ఉపాధ్యాయ బృందం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్షేత్ర పర్యటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, పరిషవెని జ్యోతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల రికార్డుల పరిశీలన



నవతెలంగాణ-ఖానాపురం

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణలో భాగంగా శనివారం జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన గ్రామ పంచాయతీలలోని రికార్డులను పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు కొన్ని షరతులు విధించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో చేసిన అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని మార్కులు కేటాయించాలని సూచించారు. ప్రభుత్వం 2019 సంవత్సరంలో నియమించిన జూనియర్‌పంచాయతీ కార్యదర్శులు ప్రస్తుతం నాలుగు సంవత్సరాలు పూర్తయిన వారిని పంచాయతీరాజ్ శాఖ నియమించిన ఎవాల్యుయేషన్ కమిటీని ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధిని, రికార్డుల పరిశీలించాలని కోరింది. మండలంలో 9 మంది పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల కాలాన్ని పూర్తిచేసుకునిఉన్నారు. అందులో భాగంగానే డీపీవో ముందస్తుగా రికార్డులను పరిశీలించి పూర్తిస్థాయిలో రికార్డులు అప్డేట్ చేసి ఉండాలని తెలిపారు. అనంతరం గ్రామాలలో పల్లె ప్రగతిలో భాగంగా ఏర్పాటు చేసిన స్మశాన వాటికను, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనం, నర్సరీలను సందర్శించి పరిశీలించారు.

పురుగుల ఉధృతిని నివారించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

పత్తి పంటలో పురుగుల ఉధతిని నివారించుకోవాలని పి యు మేనేజర్ లు ప్రియాంక, అక్కల రమేష్‌లు రైతులకు సూచించారు. మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో శనివారం ప్రజ్వల్ ఎఫ్‌పి సిఎల్, మారి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి అంతర్గత స్వీయ పరిశీలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సలహా మండలి సభ్యులు కూకీడీ నాగేశ్వరరావు, ఆదర్శ రైతు కూకీడీ రాజేందర్, క్షేత్ర సిబ్బంది పోరండ్ల భానుమతి, కుక్కల కల్పన, పల్నాటి రాంబాబు, రైతులు తోటశరబంధం, రాజేశ్వరరావు, మాడ రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి,శివాజీ, రామయ్య, రాజేందర్ మల్లయ్య పాల్గొన్నారు.

జీఎస్టీ ఆడిట్‌లో నూతన పద్ధతులు

వరంగల్ బ్రాంచ్ చైర్మన్ సీఏ రాయబారపు హరికృష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సి ఎ రాయబారపు హరికష్ణ అధ్యక్షతన టాక్స్ ఆడిట్, జీఎస్టీ ఆడిట్ పై అవగహన సదస్సు ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా సిఎ అర్పన్ బోరా, సీఏ జయంత్ ఉప్పులురి, సీఏ నిట్ట రవి కిషోర్ టాక్స్ ఆడిట్ లో వచ్చిన మార్పులు, తిస్కోవల్సిన జాగ్రత్తల గురించి, జీఎస్టీ డిపార్ట్మెంటల్ ఆడిట్ గురించి క్లుప్తంగా వివరించారు. చైర్మన్ రాయబారపు హరికష్ణ మాట్లాడుతూ జీఎస్టీ ఆడిట్ మాన్యువల్ జీఎస్టీ ఆడిట్‌లపై అధికారుల కమిటీ తయారు చేసింది అధికారుల ఉపసంఘం ఇప్పటికే ఉన్న కావాల్సిన ఆడిట్ పద్ధతులను అధ్యయనం చేసింది దేశవ్యాప్తంగా జీఎస్టీ ఆడిట్‌ల కోసం ఉత్తమ పద్ధతులను అవలంబించిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ చైర్మన్ సీఏ భగవన్ దాస్ ముందడ , సీఏలు రవి కుమార్, రాజు కొయ్యల, సంధ్యారాణి, దివ్య, శ్రావ్య, సీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ఇంటింటా సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-నర్సంపేట

కేసీఆర్ పాలనలో ఇంటింటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాల యంలో ఎమ్మెల్యే సమక్షంలో మండలంలోని నాగుర్లపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు, నెక్కొండ మండలం బంజరపల్లి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించారు. పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలన సంక్షేమానికి శకంలా సాగుతుందన్నారు. ఇందుకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వారందరికి తగిన ప్రాధన్యతనిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ, మచ్చిక నర్సయ్య నెక్కొండ మండలాధ్యక్షులు సూరయ్య, ఎంపీపీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా మార్గంలో నడవాలి : చీఫ్‌విప్ దాస్యం









నవతెలంగాణ-కాజీపేట

మదర్ తెరిసా చూపిన శాంతి సేవా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.మదర్ తెరిసా జయంతి సందర్భంగా ఫాతిమాలోని మదర్ తెరిసా గ్రహానికి ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పూలమాలవేసి నివాళులర్పించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరీసా పేరు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరనీ, మరొక దేశంలో పుట్టి భారత దేశానికి విచ్చేసి ఎందరో అభాగ్యులను అక్కున చేర్చుకుని గొప్ప మనసున్న తల్లిగా పేదలను ఆదరించి, ఆఖరికి తన జీవితాన్ని వారి సేవ కోసంపణంగా పెట్టరని, ఒకానొక సమయంలో యాచన కూడా చేసిన మహోన్నత వ్యక్తి మదర్ థెరీసా అన్నారు. మంచి, మానవత్వం, దయాగుణం, సహాయ తత్వం అనేవి ప్రతిఒక్క మనిషి అలవర్చుకోవాలని, పరులకు సహాయపడలన్నారు. ప్రపంచానికి ప్రేమ దయ గుణం పంచిన మదర్ తెరిసా మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, ఎలుకంటి రాములు, కమిటీ సభ్యులు బొక్క దయాసాగర్, ఆర్ రాజ మోహన్ రావు, మత్యస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా విచారణ కమిటీ ఆధ్వర్యంలో...

మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఫాతిమా విచారణ కమిటీ ఆధ్వర్యంలో ఫాతిమా నగర్ చౌరస్తాలోని మదర్ తెరిసా విగ్రహానికి నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఫాతిమా విచారణ కమిటీ అధ్యక్షులు బొక్క దయాసాగర్ మదర్ తెరిసా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ కన్వీనర్ ఆర్ రాజ మోహన్ రావు, ఫాతిమా చర్చి విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి, కార్యదర్శి స్వామి, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, పిడి జోష్, మత్స్ రెడ్డి, గంగా ప్రకాష్, జాన్సన్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

న్యూ లయోలా హై స్కూల్‌లో...

హనుమకొండ చౌరస్తా : న్యూ లయోలా హై స్కూల్ కుమార్ కుమారిపల్లి, హనుమకొండలో మదర్ థెరిసా జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. మదర్ తెరిసా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించారు.ఈ దేశానికి చేసినటువంటి సేవల గురించి ఆమె చేసినటువంటి మహోన్నత కార్యక్రమాల గురించి ఆనాడు కుష్ఠి వ్యాధిగ్రస్తులను, వివిధ ఆరోగ్య సమస్యలతో ఉన్నటువంటి వారి పట్ల కరుణ చూపి వారిబాగోగులు చూస్తూ తన జీవితాంతం సేవా కార్యక్రమం చేసినటువంటి గొప్ప మహనీయురాలు మదర్ తెరిసా అని కొనియాడారు.

వరంగల్ : దేశాయిపేట్ బాబు జగ్జీవన్ రామ్ జంక్షన్ లెనిన్ నగర్ లోమధర్ థెరిస్సా 113 వ జన్మదిన వేడుకలను ఉరస్కరించుకొని మేకల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా ప్రిన్సిపల్ జన్ను యేసుపాదం మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయన మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులె మిన్న అనే వాక్యం అందరిని ఎంతగానో ప్రేరేపించింది అన్నారు. మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకులపెల్లి యాకోబు మాట్లాడుతూ మదర్ థెరిసా స్ఫూర్తితో మా యొక్క సొసైటీ ద్వారా ఎంతోమంది పేదలకు, అనాథలకు, వద్దులకు గత నాలుగేళ్ల నుండి సహాయం అందజేస్తున్నమని తెలిపారు. అనంత రం కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలు చల్లి వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ స్కూల్ ప్రిన్సిపాల్ జేఎస్.పరంజ్యోతి, మాజీ కార్పొ రేటర్ జన్ను పూర్ణ ప్రసన్న, జన్ను సుశీరాజ్, జేసీ కోర్నెల్, జన్ను సుధాకర్, దామెర రమేష్, జన్ను కుమార్, గిన్నారం నారాయణ, తెలంగాణా దళిత సేన వ్యవస్థాప కులు జన్ను అనిల్ కుమార్, మంద సురేష్, జన్ను మధుకర్, పోలేపక ఉదయ్, మేకల సునీల్, మేకల భానుచరణ్, మంద రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : నోబుల్ అవార్డు గ్రహీత, భారతరత్న సెయింట్ మదర్ తెరిసా జయంతి వేడుకలను సేవ స్వచ్ఛత సంస్థ ప్రధాన కార్యదర్శి ఐత ఉషా భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి సేవగుణాన్ని ఎలా అలవర్చుకోవాలో నేర్పిన మార్గదర్శి గొప్ప మానవతవాది మదర్ తెరిసా అని అన్నారు. భారత దేశంలో మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించి 45 సంవత్సరాల పాటు ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ పేదలకు రోగగ్రస్తులకూ అనాథలకు మరణశయ్యపై ఉన్నవారికీ సపరియలు చేసిందని క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను గృహాలను నిర్మించి ఆహార కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అనాథ బాల బాలికల కొరకు సహాయక కేంద్రాలను మరియు అనాథ శరణాలయాలను పాఠశాలలను స్థాపించారని అన్నారు. మదర్ థెరిస్సాను అనేకమంది వ్యక్తులు ప్రభుత్వాలు ప్రశంసింపబడినప్పటికీ అనేక రకాల విమర్శలను ఎదుర్కున్నదని వారు చేసిన సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో సంస్థ కోశాధికారి జన్ను ప్రదీప్ కమిటీ సభ్యులు కుమ్మరి బాబురాజ్ దూలం సందీప్ జాయ్ భగత్ తదితరులు పాల్గొన్నారు.

కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్న : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-ఆత్మకూర్

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పరకాల నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో ఆదర్శంగా అభివద్ధి చేస్తున్న.. నాకు సాటి ఎవరు లేరని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శనివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ వార్డ్‌మెంబర్ ఎంబటి రాజయ్యతో పాటు సీనియర్ నాయకులు పెండ్యాల బుచ్చిరెడ్డి,ఆరెల్లి శ్రీనివాస్,పరికి పోశయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.వారందరికీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతించారు.అనంతరం ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో కనివిని ఎరగని రీతిలో అభివద్ధి జరుగుతుందన్నారు.అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలందరికీ అందిస్తున్నానని వాటిని చూస్తున్న ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు వలసలు వచ్చి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని భరోసానిచ్చారు.

పరకాల నియోజకవర్గంలో ఇతర పార్టీలలో నాపై పోటీ చేసే సమర్థులు ఎవరూ లేరని గుర్తించిన ఇతర పార్టీల నాయకులు,కార్యకర్తలు వచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.వారందరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని భరోసానిచ్చారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తించి పదవులు అందజేస్తానన్నారు.అలాగే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తేనేటి రామకష్టారెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి,కష్టారెడ్డి, ఉప సర్పంచి వీసం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

మోపా దీక్షను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

నేడు హనుమకొండలో నిర్వహించే మోపా నిరాహార దీక్షను ముదిరాజులు ఏకమై అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ లు ఎన్నో ఏళ్లగా అటు అధికారానికి ఇటు రిజర్వేషన్ నోచుకోక విద్య ఉద్యోగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నీరటి రాజు, సింగారాపు రామకృష్ణ, కీసరి సాంబరాజు,పెండ్యాల కష్ణ,ముత్యం రాజు చొప్పరి శోబన్, ప్రవీణ్, దండు శ్రీనివాస్,కరుణాకర్,గంగర బోయిన నిరంజన్,చెరాలు, బిక్షపతి ముదిరాజ్‌లతో పాటు జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్‌లో బాల్నే మల్లయ్య ఇటీవల మృతి చెందగా శనివారం పర్వతగిరి పిఎసిఎస్ చైర్మెన్ మోటపోతుల మనోజ్ కుమార్ మల్ల య్య దశదిన కార్యక్రమంలో పాల్గొని మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు షబ్బీర్ అలీ, జడల క్రిష్ణ, బూర యాకయ్య, యాకుబ్,జనగాం లక్ష్మణ్, బాషుమియా, చెడుపాక ప్రభాకర్, ఎస్కే మైబెల్లి, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మీసేవ నిర్వాహకుల వినతి



నవతెలంగాణ-నడికూడ

మీసేవ కేంద్రాల నిర్వహకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2017 నాటికి మీసేవ ట్రాన్షక్షన్స్ 10 కోట్లు క్రన్షక్షన్స్ దాటిన కూడా మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని వారు వాపోయారు. ఒకప్పుడు మీసేవ నిర్వాహన కేంద్రం నలుగురికి జీవనోపాధిగా కలిగి ఉండేదని నేడు ఒకరు బతకడం కూడా ఘనంగా మారిందని వారు అన్నారు. 2010లో ఉన్న సర్వీసులను పునరుద్ధరించాలని, కమిషన్లు పెంచాలని ధరణికి సంబంధించిన సర్వీసులు అన్ని మీసేవ లాగిన్‌లోనే ఉంచాలని కోరారు. వాటితోపాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం పురోగతి సాధించడంలో మీసేవ నిర్వాహకుల పాత్ర కూడా ఉందని వారు అన్నారు. సమస్యల పరిష్కారం కొరకై ప్రభుత్వం దష్టి తీసుకెళ్తామని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు నారగాని రమేష్, వేముల రాజేందర్, పుల్లూరి సునీల్, వెంకట్ రెడ్డి, అనుమండ్ల రాజు, కోట ప్రమోద్, సామల రంజిత్, జన్ను విజయ్, విజయ్ పెండ్లి రాజకుమార్, సామల రాకేష్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించాలి

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే నిర్మించాలని,బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తుందని నిరసనగా కాజీపేట బాపూజీ నగర్ నందు కొండ జిల్లా బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ అధ్యక్షతన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన శిలాఫలకం వద్ద శనివారం నిరసన తెలుపడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల ముందు కాజీపేట బాపుజీనగర్ బ్రిడ్జి వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కొరకు తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపనచేసి ఎండ్లు గడుస్తున్న నేటికీనిర్మాణం పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు ,రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిర్లక్ష్యం వహిస్తుందని, స్థానిక శాసనసభ్యులు ఇండ్ల నిర్మాణం చేయడంలో పూర్తి విఫలమయ్యారని, గ్రేటర్ వరంగల్ కి కేంద్ర ప్రభుత్వం 7 వేల డబల్ బెడ్ రూం ఇండ్లుఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ ప్రజలకు ఇచ్చింది శూన్యం, నియోజకవర్గానికి 4 వేల ఇండ్లు ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చిన , నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్ ప్రజలకు కనీసం నాలుగు ఇండ్లు ఇవ్వలేదని, కమిషన్ ల పై తప్ప ఇండ్ల నిర్మాణం పై సోయిలేదన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు చిర నర్సింగ్ గౌడ్, కందగట్ల సత్యనారాయణ, చాంద్ పాషా, గుంటి కుమార్ స్వామి, కాయిత రాజ్ కుమార్, మామిడాల నరేందర్, గంధసిరి శ్రీకాంత్, భగవాన్ ఉపాధ్యాయ, ఆకుల శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, జీవన్ ప్రకాష్,కుమార్ యాదవ్, రామగిరి శ్రీనివాస్, స్వామి, నర్మెట్ట శ్రీనివాస్,శ్రీను, పవన్, శ్యామ్, రవితేజ, గౌతమ్,వెంకట్ రమణ, వినీత్,జరీన, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గ్రేడ్ వన్ సబ్ రిజిస్ట్రార్‌గా మొహమ్మద్ అమ్జద్ అలీ శనివారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారికి కార్యాలయ అధికారులు సిబ్బందితోపాటు డాక్యుమెంట్స్ రైటర్ మహమ్మద్ అయూబ్ ఖాన్ తో మిగతా డాక్యుమెంట్ రైటర్స్ అందరూ వారికి ఘన స్వాగతం పలికి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

నాణ్యమైన భోజనం అందించాలి : తహశీల్దార్

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచికరంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సురేష్ కుమార్ హెచ్చరించారు.శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మహిళా సంఘం సభ్యులను భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులను భోజనం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ తో పాటు ఆర్.ఐ రవీందర్ రావు, ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి,ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై దశల వారిగా ఉద్యమం



నవతెలంగాణ-నర్సంపేట

విద్యారంగ సమస్యలపై యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమాలు చేపడుతామని యుఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు టీ.లింగారెడ్డి అన్నారు. శనివారం ఆర్‌అండ్‌బీ గెస్టు హౌజ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదేండ్లగా ఉపాధ్యాయుల బదిలీలు లేవని ఎనిమిదేండ్లగా పదోన్నతులు కల్పించడం లేదన్నారు. పాఠశాలలో మౌళిక సమస్యలు తీర్చకపోవడంతో పారిశుధ్య సమస్యగా మారిందన్నారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో వివక్షత కారణంగా అభివృద్ధికి దూరంగా పాఠశాలలు ఉండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పీఆర్‌సీ గడువు ముగిసినప్పటికీ కమిటీ నియామాకం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. ఐఆర్ ప్రకటించకపోవడం వల్ల ఉపాధ్యాయులు నష్టపోతున్నారని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమంలో సెప్టెంబర్1న హైదరాబాద్‌లో చేపట్టనున్న ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పీసీ జిల్లా బాధ్యులు మాచపత్రి బాబు, కే.యాకయ్య, ఎ.రవీందర్, మల్లయ్య దార్ల రవీందర్, కూనమల్ల కొమ్మాలు, రాంమోహన్, ఎస్‌కే.సర్దార్, పీ.రవి, డీ.కుమారస్వామి, నాగేశ్వరావు, పీ.రాజేందర్, బీ.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కోల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల 27న బీజేపీ తలపెట్టిన రైతుగోస-బీజేపీ భరోసా పేరుతో జరుపుతున్న ఖమ్మం రైతుసభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఖమ్మం సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరుకానున్నారని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ రైతుల కోసం చేసిన అభివద్ధి కార్యక్రమాలు గుర్తు చేస్తూ మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని రూ.63 వేల కోట్లతో పునరుద్దరణ చేశారని రూ.774 కోట్లతో మెరుగైన నీటి యాజమాన్య పద్ధతులు కల్పించారని నీటి పారుదల రంగానికి రూ.1248 కోట్లు కేటాయించారని హైదరాబాద్ ను తణధాన్యాల కేంద్రంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ చేశారన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన, అభివద్ధికోసం రూ.200కోట్లు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, కెసిఆర్ రైతు చనిపోతే 5 లక్షలు ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు కానీ, ఆరైతు చనిపోకుండా ఉండటానికి కావాల్సిన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకం పకడ్బందీగా నిర్వహిస్తున్నప్పటికీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆ పథకం అమలు చేయకపోవడం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. తెలంగాణ లో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ఖమ్మం వేదికగా జరగనున్న అమిత్ షా సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

ప్రకృతి సంపదే నిజమైన ఆస్థి

నవతెలంగాణ-చెన్నారావుపేట

స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో ముగింపు కార్యక్రమంలో భాగంగా సుమారు 5లక్షల 30 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని పక్క ప్రణాళికతో పండగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఈగల భారతి, ఎంపీఓ శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పకతి సంపదే దేశానికి నిజమైన ఆస్తిఅని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటాలన్నారు. అందుకు సంబంధించిన గుంతలు తీయించాలని నీటి టాంకర్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు కావాల్సిన ఎరువులు, సుతి లి, ట్రిగార్డులు,కర్రలు మొక్కలకు జాతీయజెండాలను ఏర్పాటు చేయాలన్నారు.ఆవేన్ ప్లాంటేషన్ కు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు, స్మశానవాటికలు, నర్సరీలు, డంపింగ్ యార్డులు పరిశుద్ధం పనులన్నింటినీ పద్ధతి ప్రకారం నిర్వహించాలని గ్రామ కార్యదర్శులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, గ్రామకార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట మండలకేంద్రంలో రోడ్డు వెడల్పు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ముగ్ధంపురం, చెన్నారావుపేట ఫీడర్లలో గతంలో ఉన్న స్తంభాలను ఆదివారం తొలగించి నూతనంగా స్తంభాలను ఏర్పాటు చేయడానికి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిలిపివేయునట్లు, వినియోగదారులు సహకరించాలని ఏ ఈ జోగానంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దిని విమర్శించే స్థాయి లేదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

దళితుని పేరు మీద సబ్సిడీ ట్రాక్టర్ తీసుకొని దళితుణ్ణి ముప్పు తిప్పలు పెట్టిన నువ్వు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీకు లేదని, టిఆర్ఎస్ మండల కార్యదర్శి నమ్మిండ్ల సురేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకం, బిసి కులవత్తుల పథకం ఎంపికలో అవకతవకలు జరిగాయని తోగరు చెన్నారెడ్డి, ఆయన వర్గీయులతో స్వార్థ ప్రయోజనాల కోసం దొంగ నిరాహార దీక్షలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నమిండ్ల సురేష్, ఎంపీటీసీ పసునుటి రమేష్, టేకుల స్వామి, మాదాసి కుమారస్వామి, నర్మెట సాంబయ్య,జంగిలి సదయ్య, మాదరపు శ్రీను, కందిక సునీల్ కుమార్, పసునూరి యాకుబ్, మంచాల వెంకయేశ్వర్లు, సదిరం వినయ్, ఆర్కాల రాజు.ఆకులపెల్లి కనకయ్య, జంగిలి కిరణ్, బారపక నవీన్, తీగల అశోక్, పైసా రాజు, రాములు యాకుబ్, రవి తదితరులు పాల్గొన్నారు

మీసేవా నిర్వాహుకుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నర్సంపేట

మీ సేవా నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మీ సేవా జేఏసీ డిమాండ్ చేసింది. శనివారం జేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డీఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహులు మాట్లాడుతూ 2017 డిసెంబర్ నాటి నుంచి రూ.10 కోట్ల లావాదేవీలతో ఐటీ రంగానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చామన్నారు. 2011లో ప్రారంభమైన మీ సేవా కేంద్రాలు 2015లో రూ.10లు పెంచినట్టే పెంచి సర్వీసు టాక్స్ పేరుతో తిరిగి ప్రభుత్వం వసూళ్లు చేస్తుందన్నారు. అప్పటి నుంచి కమీషన్ పెంచకపోవడం వల్ల మీసేవా నిర్వాహులు నెట్ బిల్లులు, కరెంట్ బిల్లులు ఇతర స్టేషనరీల ఖర్చు భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త మీ సేవాల అనుమతితో పొట్టగొడుతున్నారన్నారు. కమీషన్ పెంచడంతో పాటు మీ సేవాలకు ప్రింట్ పేపర్‌లు ఉచితంగా సరఫరా చేయాలని, రూమ్ రెంట్, ఇంటర్‌నెట్ ఉచితంగా ఇవ్వాలన్నారు. మీ సేవా నిర్వాహకుల కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సిరెన్స్ వర్తింపజేయాలని, బ్యాంకుల నుంచి రైతు రుణం ధరఖాస్తు చేయడానికి పహానీలు, ఆర్‌వోఆర్ సర్వీసులు పునర్దురించాలన్నారు. ధరణీ సర్వీసులను కేవలం మీసేవాలలో మాత్రమే కేటాయించాలన్నారు.

ఈ సమస్యలపై వెంటనే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు సంతోష్ కుమార్, ఐలయ్య, స్వప్న, లింగయ్య, రాజేందర్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధి గుండ్ల సింగారం గ్రామానికి చెందిన ఆకుతోట ఉప్పలయ్య (62) వరలక్ష్మి శుక్రవారం రోజున వారి కుటుంబ సభ్యులంతా కలిసి గుడికి వెళ్లారు. శుక్రవారం పూజలు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులకు ఇంట్లో ఒంటరిగా ఉన్న ఉప్పలయ్య కనిపించలేదు. తెలిసిన వారి ఇండ్లల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో బాధిత కుటుంబ సభ్యుడు ఆకుతోట నరేష్ కేయూ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేయూ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజుకుమార్ తెలిపారు.

ఎంఎండీపీ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని బోదకాలు బాధితులకు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎండిపి కిట్లను ఎంపీపీ బానోతు విజయ రూప్ సింగ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బానోత్ విజయరూప్‌సింగ్ మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల మురుగునీరు, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అప్పుడే బోదకాలు వ్యాధిని తరిమికొట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే ఎంఎండిపి కిట్ల ద్వారా శుభ్రత, జాగ్రత్తలు మరవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ అంబరీష్, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, జెడ్పిటిసి పులుసం పుష్పలత, ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, పిహెచ్‌సి వైద్య అధికారులు మురళి, శివ ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ ఆంజనేయులు, శ్రావణ్, రాము ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : జిల్లా వైద్యాధికారి అంబరీష

నవతెలంగాణ-కొత్తగూడ



సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని నిరంతరం ఏజెన్సీ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి అంబరీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డాక్టర్లు మురళి, శివప్రసాద్, సూపర్వైజర్ ఆంజనేయులు, హెల్త్ అసిస్టెంట్లు రాము, శ్రావణ్, రజాక్, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

స్వీప్ కార్యక్రమాలు ఓటు హక్కు విశిష్టతను తెలిపేలా ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

స్వీప్ కార్యక్రమాలు ఓటు హక్కు విశిష్టతను తెలిపేలా ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటుహక్కుపై అవగాహన పొందేందుకు, అధికంగా యువత ఓటు నమోదుకు చేపట్ట వలసిన స్వీప్ కార్యక్రమాలపై ఎన్నికల విభాగపు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హై స్కూల్స్, జూనియర్ కళాశాలలను ప్రధానంగా తీసుకోవాలని, లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో ఆసక్తి కనబరిచిన వారిని గుర్తించి ఆర్గనైజర్స్‌గా నియమించుకోవాలన్నారు.విస్తృతంగాసమావేశాలు ఏర్పాటు చేసి డిబేట్ క్యాంపటిషన్స్, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసే సమావేశాలకు బ్రాండ్ అంబాసిడర్‌లను ఆహ్వానిస్తున్నందున సుమారు వెయ్యి మంది పైగా హాజరు అయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వీడియో, ఫోటోలు తీయించి డాక్యుమెంటరీ చేయించి ప్రచారానికి వినియోగించాలన్నారు.ప్రధానంగా జాతీయ క్రీడా దినోత్సవం వంటి కార్యక్రమంలో పిఈటిలు పాల్గొంటున్నందున జిల్లా యువజన, క్రీడల అధికారి సహకారంతో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తారని ఈ సందర్భంగా సభను వినియోగించుకొని స్వీప్ కార్యకలాపాల గురించి తెలియజేయాలన్నారు.సెప్టెంబర్ 23వ తేదీన జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చెవిటి, మూగ దివ్యాంగులతో వినూత్నంగా కార్యక్రమం చేపట్టి ఓటుహక్కు విశిష్టత తెలియజేస్తూ స్వీప్ కార్యకలాపాలను విస్తృత పరచాలన్నారు. ప్రతి విద్యా సంస్థకు ఒకరోజు కేటాయించి ఓటు హక్కు కొరకు ఫారం 6, 7, 8 ల పై అవగాహన పరచాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో అత్యధికంగా యువత పాల్గొనే విధంగా టిఎస్ఎస్ కళాకారులతో కార్యక్రమాలను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ (ఈ.ఆర్.ఓ.)లు స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, తహసీల్దార్ (ఏఈఆర్ఓ)లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

డీటీఎస్ రాష్ట్ర కమిటీ ప్రధానకార్యదర్శి టీ.లింగారెడ్డి

నవతెలంగాణ-గూడూరు



ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిటిహెచ్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, సమస్యల పరిష్కారనికై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేపట్టిన దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు 1వతేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ యూఎస్పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలో భాగంగా యూఎస్పీసీ బాధ్యులు శనివారం మండల కేంద్రానికి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి. లింగారెడ్డి మాట్లాడుతూ జూన్ 30వ తేదీతో మొదటి వేతన సవరణ కమిషన్ గడువు ముగిసినందున రెండవ వేతనసవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భాస్కర్, ప్రధానకార్యర్శి కే.కృష్ణమూర్తి మాట్లాడుతూ పెండింగులో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని,ప్రతినెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని,ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల బాధ్యులు దేవేందర్ రాజు, భీముడు మంగిలల్ దూప్ సింగ్, మల్లేశ్,తదితరులు పాల్గొన్నారు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల సీనియర్ నా యకులు శ్రీరామ్ సుధీర్ అ న్నారు. సోమవారం మండల పరిధిలోని గంట్లకుంట గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వల్మిడి ఆలయాన్ని సెప్టెంబర్ 4న సీఎం కేసీఆర్, చిన్న జీయర్ స్వామి, మంత్రి హరీష్ రావులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రారంభోత్సవానికి మండల నుండి భక్తులు భారీఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఈరెంటి అనురాధ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగిల్ల కుమారస్వామి, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, మాజీ ఎంపీటీసీ పులిగిల్ల పూర్ణచందర్, చింతకింది ఆంజనేయులు, పసుల వెంకటయ్య, ఎండీ అక్తర్‌పాషా, మరాఠి వెంకటనర్సు, పసుల రామకృష్ణ, జిలు కర ప్రసాద్, యనగందుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా సభను విజయవంతం చేయాలి

గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట

నేడు ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరవుతారని, డోర్నకల్ నుండి రెండువేల మందితో భారీ బహిరంగ సభకు తరలింపునకు ఏర్పాట్లు చేసినట్లు, సభను జయప్రదం చేయాలని డోర్నకల్ నియోజకవర్గ నాయకులు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్వరలో జరిగే తెలంగాణ రాష్ట్రం ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రవాస యోజనలో భాగంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటోందని, ఈ నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో మార్పు వస్తుందని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందన్నారు. బీజేపీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో డోర్నకల్‌లో బిజెపిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దెబ్బతిన్న సీసీ రోడ్లకు మరమ్మత్తులు

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలో గత ఆరునెలల క్రితం మిషన్ భగీరథ పైపు లైన్ నిర్మాణ పనుల సందర్భంగా దెబ్బతిన్న సీసీ రోడ్లకు సంబంధిత ఎఈ వసుంధర, ఎంపిడివో రవీందర్‌ల ఆధ్వర్యంలో శనివారం మరమ్మత్తు పనులు చేపట్టారు.దెబ్బతిన్న సీసీ రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టాలని టివివి రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ, స్థానిక ప్రజలు సోషల్ మీడియా వేదికగా పనులు ప్రారంభించాలని కోరగా కాంట్రాక్టర్ గుగులోత్ చంద్‌మాల్ సహకారంతో మరమ్మత్తు పనులు చేపట్టారు.



పాలకుర్తిని నిరుద్యోగులకు అడ్డాగా మార్చారు

హనుమాన్ల ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గాన్ని నిరుద్యోగులకు అడ్డాగా మార్చిన ఘనత స్థానిక శాసనసభ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకే దక్కిందని, నిరుద్యోగులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విమర్శించారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీ రెడ్డికి భారీ బైక్ ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఎల్‌వైఆర్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి అభివృద్ధి అంతా దయాకర్ రావు ఇంట్లోనే జరిగిందని, నియోజకవర్గం మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందడం దయాకర్ రావుకు ఎంత మాత్రం ఇష్టం లేదని, ఎవరైనా సేవా కార్యక్రమాలు చేసినా కూడా చూసి ఓర్వలేని వ్యక్తి అని విమర్శించారు. పాలకుర్తి నియోకవర్గ ప్రజలను తన మాయ మాటలతో మభ్యపెడుతూ నయవంచనకుగురి చేస్తున్నారని ఆరోపించారు. తొర్రూరు మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, మండల కేంద్రంలో ఉన్న పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మారుస్తానని చెప్పి ఏళ్ల గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉన్నట్లుగానే అక్కడ పరిస్థితి ఉందని తెలిపారు.



దయాకర్ రావు నీకు దమ్ముంటే నీకున్న ఏడు ఎకరాలను దానం చెయ్...

తొర్రూరు మండలంలోని గుర్తూరులో తమ 70 ఎకరాల భూమిలో నిరుద్యోగ యువత యువకులు తమలోని నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకుగాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌తో పాటు అనాథ ఆశ్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దయాకర్ రావుకు నియోజకవర్గ యువతీ, యువకుల భవిష్యత్తు పట్ల శ్రద్ధ ఉంటే తన భూమి పక్కనే ఉన్న రెండు వందల ఎకరాల భూమి నుంచి కనీసం ఏడు ఎకరాల భూమి అయినా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు దానం చేయాలంటూ సవాల్ విసిరారు. ప్రతి సంవత్సరం అమెరికాకు వెళ్లే దయాకర్ రావు అక్కడ ఎన్నారైల నుంచి ఫండ్ కలెక్ట్ చేసి ఎక్కడ సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారో తెలిజేయాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ కూడా కుట్టుమిషన్లకు, చీరలకు తమ పిల్లల భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దని, వారు ఉద్యోగం చేస్తూ సంపాదిస్తూ ఉంటే అలాంటి కుట్టుమిషన్లు, చీరలు పదుల సంఖ్యలో కొనుక్కోవచ్చని తెలిపారు. నియోజకవర్గానికి తాను సేవ చేయడానికి వచ్చానని తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని వివరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీపీసీసి సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, మాజీ పీసీసీ సభ్యులు నిరంజన్ రెడ్డి ,టౌన్ ప్రెసిడెంట్ సోమ రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన, మహిళ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి, గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : మహేష్

కాంగ్రెస్ బలోపేతానికి, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని స్థానిక మున్సిపల్ ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వేర్పుల మహేష్ పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే ద్విచక్ర వాహన ర్యాలీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆరవ వార్డులోని అంబేద్కర్ విగ్రహానికి ఆరో వార్డు ఇన్చార్జి వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఆరోవ వార్డులో పార్టీని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్6వ నాయకులు మంగళపల్లి యాకయ్య, డాక్టర్ యాకన్న,ప్రతాప్, వెంకన్న, రవి, సదిన్, దర్గయ్య, అశోక్ పాల్గొన్నారు.

పోచారం రైల్వే గేట్ మీదుగా రాకపోకలు బంద్

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పోచారం రైల్వే గేట్ మీదుగా ఈ నెల 27 నుండి సెప్టెంబరు 3వ తేదీ వరకు రైల్వే గేట్ మరమ్మత్తుల కారణంగా రాకపోకలు నిలిపివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపినట్లు ఎస్సై బానోత్ వెంకన్న శనివారం ప్రకటనలో తెలిపారు. "గేట్ నిర్మాణ మరమ్మత్తుమరమ్మత్తుల పనుల కారణంగా 9రోజుల పాటు రాకపోకలు నిలిపి వేస్తున్న కారణంగా ఈ ప్రాంతం గుండా ప్రయాణించే వాహన దారులు గమనించి ప్రయాణాన్ని మరో మార్గం ద్వారా ఎంచుకోవాలన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-నరసింహులపేట(మరిపెడ)

డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, రాజమ్మ (లేట్) దంపతుల చిన్న కుమార్తె కృష్ణవేణి, రాజుల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ బనాల పరశురాములు,జయమ్మ దంపతులు ఈసందర్భంగా వారు కలకాలం పిల్లాపాపలతో నిండునూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి, బిఎస్పీ మండల నాయకులు ఏడెల్లి అఖిల్, కోర్ని సురేష్, నాయకులు మెట్టు మహేందర్, చిప్పరపెల్లి అశోక్, కొమ్ము మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి

తహసీల్దార్ సూర్యనారాయణ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇనుగుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామాల బూత్ లెవెల్ ఆఫీసర్లు నేడు రేపు వారి వారి గ్రామాలలో కొత్త ఓటర్లను నమోదు చేయించుటకు అందుబాటులో ఉండాలని ఇనుగుర్తి మండల తహసిల్దార్ సూర్యనారాయణ బిఎల్‌వో ఆఫీసర్లకు తెలిపారు. శనివారం నాడు ఆయన కొత్తగా విడుదలైన ఓటర్‌లిస్టు పరిశీలించి అందులో ఏమైనా తప్పొప్పులు ఉంటే ఓటర్లు సరి చేసుకోవాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఎల్వోలు పాల్గొన్నారు.


స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-పాలకుర్తి

18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు స్పెషల్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్-2023, రెండవ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో 26, 27 తేదీలలో ఓటరు జాబితాలలో సవరణలు, మార్పులు, చేర్పులు చేసుకునే కార్యక్రమం జరుగుతుందని, అందరూ బూతు లెవల్ అధికారులు తమ తమ పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10. గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటాలని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీ తో పాటు ఉన్నత పాఠశాలల్లోని బూతులను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించామని తెలిపారు. బూతు లెవల్ అధికారులు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన సమాచారాన్ని ఇవ్వాలని సవరణలో మార్పులు, చేర్పులు, ఏమైనా ఉంటే సంబంధిత ఫారం ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని, గ్రామాలలో చనిపోయిన ఓటరు వివరాలు సేకరించి విచారణ చేసి తొలగించాలని సూచించారు. అర్హత గల వారు ఓటరు నమోదు కోసం ఓటు హక్కు కలిగి ఉండాలని క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలన్నారు.అందుబాటులో లేని వారు 27 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి తమ పేర్లను ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ టీ. వెంకటేశం, డిటి రామారావు, ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన విద్యార్థులు జెనిగల అరవింద్, దూడెల సంగీత షఉటింగ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఇటీవల తొర్రూరు పట్టణంలో జరిగిన జూనియర్ రాష్ట్ర స్థాయి బాల బాలికల షూటింగ్ బాల్ సెలక్షన్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, సెప్టెంబర్ 6, 7, 8లలో రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ శనివారం తెలిపారు. ఈ ఎంపిక పట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, జిల్లా షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షుడు బొజ్జపల్లి సుభాష్, ఛైర్మన్ ఇనుగాల యుగెందర్, పురుమాని రజాక్, భూక్య సుధాకర్ ప్రత్యేకంగా అభినందించారు.

రెండు వాహనాలు డీ - ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని ద్విచక్ర వాహనం, ట్రాక్టర్‌కు ఢీ కొనగా ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఎర్ర లచ్చయ్య బంజారా స్టేజి సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా సింగారం గ్రామానికి చెందిన గుగులోతు బొజ్జ, గ్యాని బాయీ భార్యాభర్తలు కలిసి వెళుతున్న ద్విచక్ర వాహనంకు, అదే రూట్‌లో వస్తున్న మండలంలోని ఎర్ర లచ్చయ్య బంజారాకు చెందిన ఓ ట్రాక్టర్ అదుపుతప్పి ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మహబూబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆయన బావమరిది లూనావత్ సోమని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



చంద్రయాన్-3 ప్రయోగంపై క్విజ్ పోటీల నిర్వహణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామంలో పివిఆర్ పాఠశాలలో చంద్రయాన్-3 రాకెట్ విజయవంతంగా చంద్రుడిపై తిరుగాడుతూ మన శాస్త్రవేత్తల కృషిని ప్రపంచ దేశానికి ఎలుగెత్తి చాటేలా ప్రతి భారతీయుడు గర్వించదగిన సందర్భం ఈ చంద్రయాన్-3 విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థుల్లో శాస్త్రీయ అంశాల పట్ల ఒక అవగాహనను ఒక అభిప్రాయాన్ని ఒక ప్రశంసను ఇనుమడించే విధంగా శనివారం క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొని నిర్వహించిన క్విజ్‌లో అన్ని అంశాలను చక్కగా ప్రదర్శించి తమ నైపుణ్యాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకట్ రెడ్డి పాల్గొని విద్యార్థిని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ క్విజ్ పోటీలో విక్రమ్ సారాభాయ్ గ్రూప్ మొదటి స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో సునీత విలియమ్స్ గ్రూప్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని క్విజ్ మాస్టర్‌గా ఎస్.శ్రీలత టీచర్ వ్యవహరించారు. స్కోరర్‌గా సిహెచ్.నరసయ్య వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో శనివారం మానవత్వానికి నిలువెత్తు రూపం, నోబెల్ శాంతి అవార్డు గ్రహీత, భారతరత్న మదర్ తెరిసా 113 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యాకాంతం గౌడ్ మాట్లాడుతూ మంచి పనికి మించిన పూజ లేదు, మానవత్వానికి మించిన సంపద లేదు. మనిషికి మరణం ఉంటుంది కానీ మంచితనానికి మరణం ఉండదు అని మదర్ తెరిసా నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. రోగాలతో బాధపడుతున్న వారికి సహాయం చేయడం, ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం, వైద్య సదుపాయాలు కల్పించడం మరియు అనాథ పిల్లలకు విద్యను అందించడం లాంటి సేవా కార్యక్రమాలు తెరిసా చేశారన్నారు. థెరిసా తమ జీవితాన్ని ఇతరుల కోసం అంకితం చేశారన్నారు. నిస్సహాయులకు, నిరాశ్రయులకు, పేదవారికి అండగా నిలిచారన్నారు. సహాయం చేయడానికి ఉండాల్సింది డబ్బు కాదు మంచి మనసు అని నిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వీరన్న గుడి ప్రారంభోత్సవానికి బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆహ్వానం

ఆలయ అభివృద్ధికి ఒక లక్ష నూట పదహారు రూపాయల విరాళం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల

ఆధ్యాత్మిక చింతనతోనే సమ సమాజ స్థాపన నెలకుంటుందని ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతనందించాలని బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన విశ్వకర్మ సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ప్రముఖ సామాజికవేత్త బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ను శనివారం హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో కలిసి ఆది, సోమ వారాల్లో గ్రామంలో నిర్వహించే వీరన్న గుడి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. విశ్వకర్మ సంఘం నాయకులకు కోరిక మేరకు ఆలయ అభివృద్ధికి అక్షరాల ఒక లక్ష నూట పదహారు రూపాయలును బబ్బురి శ్రీకాంత్ గౌడ్ విరాళంగా వారికి అందజేశారు.సందర్భంగా విశ్వకర్మ సంఘం నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను శాలువా కప్పి సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు దిగోజు నరసింహాచారి, రుద్రోజు వెంకన్న, రుద్రోజు యాకాంతం, రుద్రోజు మధునయ్య, రుద్రోజు వీరయ్య, దిగోజు కిషోర్ కుమార్, రుద్రోజు బ్రహ్మాచారి ,రుద్రోజు సోమేశ్ ,రుద్రోజు ఉమేష్, రుద్రోజు నరసింహ చారి, రుద్రోజు చంద్రమౌళి పాల్గొన్నారు.





పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలి

మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ సరస్వతి, పాలకవర్గంతో కలిసి ఐదో వార్డ్ దుబ్బతండ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కాకుండా భావితరాలకు భూగోళాన్ని పరిరక్షించడం, పర్యావరణపరంగా సుస్థిర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. తెలంగాణకు అటవీ విస్తీర్ణం 24 శాతం నుంచి 33 శాతానికి పెంచే లక్ష్యంతో దశాబ్ది వనాలకు శ్రీకారం చుట్టిందని ప్రజలను, రైతులను భాగస్వాములను చేసి ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు నడుపుతుంది అన్నారు. చైనా, బ్రెజిల్ తర్వాత పచ్చదనాన్ని పెంచడంలో అతిపెద్ద మానవ ప్రయత్నంగా తెలంగాణ ఖ్యాతికి ఎక్కిందన్నారు. వీటితో సమతుల్యం కాపాడడంతో పాటు జీవనోపాధి కల్పన మంచి వర్షపాతం నమోదు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మేనేజర్ కట్టాస్వామి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బానోత్ రెడ్డి ,కౌన్సిలర్లు సునీత జై సింగ్, గుగులోత్ శంకర్, కర్నే నాగ జ్యోతి నాగరాజు, దొంగరి రేవతి శంకర్,బిజ్జాల అనిల్ మాధవి, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు,విద్యార్థులు, మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలి

నవతెలంగాణ-గార్ల



మానవ మనుగడకు, భావితరాలకు అవసరమైన ఆక్సిజన్ అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అన్నారు. మండల పరిధిలోని ఫిల్టర్ బెడ్ ఆవరణంలో శనివారం మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, మొక్కలను నాటి అవి పెరిగే వరకు ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అందరి పై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఏ రాణి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున్,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

హరితహారంతో వాతావరణ సమతుల్యం

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

హరితహారంతో వాతావరణ సమతుల్యం ఏర్పడుతూ వర్షాలు సకాలంలో పడితే పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉంటారని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలో కపిల్ హోమ్‌లో గ్రీన్‌ల్యాండ్‌లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతంగా పనిచేస్తుందని తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితులు నుంచి ఇక చాలు అనేదాకా వచ్చిందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సింగారపు కుమార్, సర్పంచ్ వల్లపు శోభ, ఎంపిఓ గౌస్, ఉపాధి హామీ పథకం ఏపిఓ పార్థ సారథి, ఈజీఎస్ సిబ్బంది, వార్డు సభ్యులు శివరాత్రి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ : ఎంపీపీ చిట్ల



నవతెలంగాణ-లింగాలఘనపురం

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ కాపాడుకోవచ్చని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని లింగాలఘనపురం, నాగారం, నెల్లుట్ల, బండ్లగూడెం గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పిల్లలతో కలిసి జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్ నాయక్, ఎంపీవో మల్లిఖార్జున్, సర్పంచ్‌లు సాదం విజయ మనోహర్, చిట్ల స్వరూపారాణి భూపాల్ రెడ్డి, భాస్కర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత : సర్పంచ్ శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర



మొక్కలు నాటి సంరక్షించడం మనందరి బాధ్యత అని పెద్దవంగర సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీ రామచంద్రయ్య శర్మ, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రం నుండి అధురు తండాకు వెళ్లే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం వల్ల విపత్తులు సంభవిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని రక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో కీలకమని చెప్పారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆవాస ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, ఏదునూరి సమ్మయ్య, యూత్ నాయకులు చిలుక సిద్దు, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డలో హరితహారం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ వద్ద రాష్ట్ర ప్రభుత్వం కోటి మొక్కలు నాటే కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినమేరకు శనివారం మహదేవపూర్ మండలంలోని సమస్త గ్రామపంచాయతీలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉపాధి హామీ పథకం కూలీలచే విరివిగా చేపట్టబడినది. ఇట్టి కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో మహదేవపూర్ మండల పరిషత్ అధ్యక్షులు రాణిబాయి రామారావు ,జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, వివిధ గ్రామపంచాయతీలలో పర్యటిస్తూ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. మహదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రైతు కేంద్రంలో మొక్కలు నాటే పని ప్రదేశం వద్దకు సర్పంచ్ శ్రీపతి బాపు, ఎంపీపీ రాణి బాయి రామారావు , ఎంపీడీవో ఎంపీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ర్యాలీగా హరితహారం పట్ల ప్రజలను చైతన్య పరుస్తూ వెళ్లి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈరోజు మహదేవపూర్ మండలంలోని 18 గ్రామపంచాయతీలో 16550 మొక్కలు నాటడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాణిబాయి రామారావు గారితో పాటుగా ఎంపీడీవో రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఏపీఓ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్ , శ్రీకాంత్, మధుకర్, శైలజ, పంచాయతీ కార్యదర్శులు సమ్మయ్య , సతీష్ వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు , ఉపాధి హామీ కూలీలు, ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని మండలంలోఅన్ని గ్రామపంచాయతీలోమొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రామాల్లో హరిత పండుగ సంకల్పం



నవతెలంగాణ-మల్హర్ రావు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత పండుగ సంకల్పం కోటి వక్షార్చన కార్యక్రమంలో భాగంగా ,ఒక్క రోజు ఒక్క కోటి మొక్కలు, నాటే కార్యక్రమం నేపథ్యంలో శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో హరితహారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, స్థానిక సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఫారెస్ట్, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఉపాధి హామీ అధికారులు, పంచాయతీ అధికారులతోపాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పెద్దఎత్తున మొక్కలు నాటారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలానికి కేటాయించిన టార్గెట్ 1,42,50 మొక్కలు. ఈ టార్గెట్ ను మండలంలోని 15 గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన 22 లోకేషన్లలో 1,42,50 మొక్కలు నాటడం జరిగిందని ఉపాధి హామీ ఏపీఓ హరీష్ తెలిపారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి




నవతెలంగాణ-గణపురం

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తహసిల్దార్ సతీష్ కుమార్. ఎంపీడీవో అరుంధతి. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి. భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు. సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్. ఎంపిటిసి శివశంకర్ గౌడ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్. కోట గుళ్ళు. ఎంపీడీవో కార్యాలయంలో. హరితహారం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కోటి మొక్కలు పెట్టాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇలాంటి పెద్ద కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చున్నారు. వర్షాలు సమద్ధిగా పడతాయన్నారు. అనంతరం గణపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఏపీవో రాజు. పంచాయతీ కార్యదర్శి విజేందర్. టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్ కుమార్. నవ్య. రాజశ్రీ, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు దూలం శ్రీదేవి,. సుజాత, శారద, శంకర్, సారంగపాణి, నరసయ్య, రవి, రామకష్ణ. తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మహాముత్తారం



మారుమూల ప్రాంతమైన మహా ముత్తారం మండలం అభివద్ధి చెందాలంటే కాటారం కాకుండా మహా ముత్తారంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని పికా కిరణ్ అన్నారు.శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల నాయకుడు పీకా కిరణ్ మాట్లాడుతూ.. ఐదు మండలాలతో కూడిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలుపుతూ మహా ముత్తారం మండలం చాలా మారుమూల ప్రాంతమైనటువంటి కాబట్టి మహా ముత్తారంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని, ఆ ప్రాంతం డెవలప్‌మెంట్ అన్ని రకాలుగా మేడారం అటు భూపాలపల్లి అన్ని రకాలుగా అణువుగా ఉంటుంది. కాబట్టి ఇక్కడ ఉన్నటువంటి నాయకులు, ప్రజాప్రతినిధులు అందరు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపి ఇతర రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, విద్యార్థులు యువకులు, మహిళలు అందరు కలిసి కూడా మహా ముత్తారంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరాలని మార్చేంతవరకు కూడా పోరాటం చేయాలని కోరారు. అలాగే బోర్లగూడెంను ప్రత్యేక మండలం గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కునేలా పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ-భూపాలపల్లి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కునేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ , ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ... రెండవ ఓటరు జాబితా సవరణ లో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాల నిర్వహణ పై పలు సూచనలు చేశారు. 18- 19 సంవత్సరాల వయస్సు గల ఓటర్ల నమోదు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లాలో ఉన్న జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు, వత్తి నైపుణ్య కళాశాలలో అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సీ.ఈ.ఓ అన్నారు. జిల్లాలో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై వచ్చే అభ్యంతరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి విచారణ జరిపి పరిష్కరించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగుల ఓటరు వివరాలు మ్యాపింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన థర్డ్ జెండర్ లందరు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి మరణించిన కేసులు కాకుండా ఇతర కారణాలతో తొలగించిన ఓటరు వివరాలు మరోసారి పరిశీలించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ పై జిల్లా ఎన్నికల అధికారులు దష్టి సారించాలని, , ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రింటర్లతో సమన్వయం చేసుకొని త్వరగా పంపిణీ చేసేలా చూడాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తతంగా వెళ్ళే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్ ఔట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాల పై నివేదిక సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో విస్తత ప్రచారం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల కనుగుణంగా ప్రచారం చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యత పై విస్తత ప్రచారం కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో జరిగే స్వీప్ , ఓటరు అవగాహన కార్యక్రమాల పై విస్తతంగా మీడియా లో ప్రచారం వచ్చే విధంగా చూడాలని, ప్రతి కార్యక్రమ వివరాలు సామాజిక మాధ్యమాల్లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అర్.డి. ఓ రమా దేవి, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి: తహశీల్దార్ శ్రీనివాస్



నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెల్లో 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని మండల తహశీల్దార్ శ్రీనివాస్ సూచించారు.శనివారం మండలంలోని 22 పోలింగ్ బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాను ప్రచురించారు. ఓటు కొసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సందర్శించి మాట్లాడారు .1.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఆగస్టు 26,2 7 తేదీలు, సెప్టెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ యువ ఓటరోత్సవం కార్యక్రమం 22 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ తేదీల్లో అన్ని కేంద్రాల్లోని బీఎల్ఓ లు అందుబాటులో ఉంటూ నూతన ఓటర్లను నమోదు, సవరణ కార్యక్రమాలు నిర్వహిండం జరుగుతుందన్నారు.కావున మండలంలోని ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.మండలంలో ఇప్పటికి మొత్తం 20,425 ఓటర్లు ఉండగా ఇందులో స్త్రీలు 10,252, పురుషులు 10,173 ఉన్నట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

ఆదివాసీల ఓటు ప్రభావం ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆదివాసీలకే టికెట్ ఇవ్వాలి

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్

నవతెలంగాణ-ములుగు



రాజకీయ పార్టీలన్నీ ఆదివాసీల ఓటు ప్రభావం ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆదివాసీలకే టికెట్ ఇవ్వాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పరివాక ప్రాంతంలో అత్యధికంగా ఆదివాసీలు నివసిస్తున్నారనీ, ఇందులో గోండు, కోయ, నాయకపోడ్, పర్ధాన్, కొలావర్ మొదలగు ఆదివాసీలు ఉన్నారన్నారు. వీరు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు శాసన సభ,మహబూబాబాద్ శాసన సభ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పినపాక శాసనసభ, భద్రాచలం శాసనసభ, అశ్వరావుపేట శాసనసభ, ఇల్లందు శాసనసభ. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంథని శాసనసభ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం శాసనసభ, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఖానాపురం శాసనసభ, బోథ్ శాసనసభ, అసిఫాబాద్ శాసనసభ లలో ఆదివాసీలు అత్యధికంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90 శాసనసభ పరిధిలో గిరిజనులు స్వల్పంగా గెలుపు ఓటములకు ప్రభావితం చేసే శక్తి ఉన్నదనీ కానీ ఈ బూర్జువ రాజకీయ పార్టీలు ఆదివాసి గిరిజనుల ఓట్లను గిరిజన డిక్లరేషన్, ఎన్నికల ప్రణాళికల పేరుతో గిరిజనులకు అమలు చేయలేని హామీలు ఇచ్చి ఓట్లను దండుకొని రాజ్యాధికారం చేపడుతున్నారన్నారు. ఇలాంటి డిక్లరేషన్ ల వల్ల గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం లేదనీ,ఇది కాకుండానే రాజకీయ పార్టీలు గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి ఓట్లను ప్రభావితం చేసే కుట్ర కూడా జరుగుతున్నదనీ, కాబట్టి ఆదివాసీలు సామాజిక,ఆర్థిక, రాజకీయ, సంక్షేమ రంగాలలో అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, తెలుగుదేశం పార్టీ వివిధ రాజకీయ పార్టీలు ఆదివాసి ప్రజలు అత్యధికంగా ఉన్నటువంటి ప్రాంతాలలో అందులో ములుగు, మహబూబాబాద్, ఇల్లందు, భద్రాచలం, పినపాక,అసిఫాబాద్, బోథ్, ఖానాపురం, అశ్వరావుపేట శాసనసభలతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధిక ఆదివాసీలు నివసించు మంథని శాసనసభ, అదిలాబాద్ జిల్లాలో అదిలాబాద్ శాసనసభ అభ్యర్థులుగా ఆదివాసీలనే నియమించాలని వట్టం ఉపేందర్ డిమాండ్ చేశారు.ఇవ్వని పక్షంలో రాజకీయ పార్టీలను ఏజెన్సీ ప్రాంత ద్రోహులుగా గుర్తిస్తూ, మా ప్రాంతాలలో తిరగనీయబోమని గుర్తుచేస్తూ చిత్తు చిత్తుగా ఓడగోడుతామని ఆయన తెలిపారు.

ఎంజీఎంహై స్కూల్‌లో గ్రీన్ డే సంబురాలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలోనీ ఎంజీఎం హై స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులు ,ఉపాధ్యాయ బందం గ్రీన్ డే సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పచ్చదనం విశ్వాంతం వ్యాపించి ఉందని తెలిపారు. సమస్త జీవరాశులు ప్రకతి ఒడిలో సేద తీరుతున్నాయన్నారు. ఈ భూమి మీద ప్రతిపదార్థం పచ్చదనాన్ని ఆవరించి ఉందని తెలియజేసేలా విద్యార్థులు వివిధ రకాల కూరగాయలు, మొక్కలు, రంగులు నిత్యావసర సరుకులు, మొదలగు నమూనాలను పచ్చదనంతో నిర్మించి పాఠశాల ఆవరణం పరవశింపజేశారు. విద్యార్థిని విద్యార్థులు గ్రీన్ డ్రెస్సులతో ఆటలు,పాటలు, పచ్చదనం ప్రాముఖ్యత వంటి అంశాలను క్రోడీకరించారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ గ్రీన్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ వ్యవసాయ రంగంలో పచ్చదనం విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తుందని ప్రతి విద్యార్థి పచ్చదనం పట్ల బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డయల్ 100 పై అవగాహన



నవతెలంగాణ-గణపురం

విద్యార్థిని విద్యార్థులకు 100 డయల్ పై శనివారం గణపురం పోలీసులు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల. కస్తూరిబా పాఠశాల. విద్యార్థిని విద్యార్థులను 100 డయల్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీసులు రాజేందర్ .నేతాజీ. తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వై.శ్రీనివాస్ కు శనివారం బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు తూర్పాటి రజనీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బేడ బుడగ జంగాల సమస్యలను తహశీల్దార్ దష్టికి తీసుకెళ్లినట్లుగా చెప్పారు.

సీఎం కెసిఆర్, జెడ్పి చైర్మన్‌ల చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేసిన మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ లకు మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.అనంతరం సీఎం కేసీఆర్, జెడ్పీ ఛైర్మెన్ పుట్ట మధుకర్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండీ.తాజోద్దిన్, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు బూడిద సదానందం, దామెర ముత్తయ్యలు పాల్గొన్నారు.

మంథనిలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

నవతెలంగాణ-మహాముత్తారం



మంథని లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని అస్సాం రాష్ట్ర శాసన సభ్యులు సుశాంత్ అన్నారు. శనివారం మహా ముత్తారం మండలంలోసంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వాలు చేసినటువంటి అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి అరాచక దోపిడీ దౌర్జన్యాలు, అరాచకాలపై పోరాటం చేయాలని అస్సాం రాష్ట్ర శాసనసభ్యులు సుశాంత్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మంథని బిజెపి ఇన్‌ఛార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి మాజీ శాసనసభ్యులు రామ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పిలమర్ సంపత్, ఇన్‌ఛార్జ్ దుర్గం తిరుపతి, మహిళా ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి, ఎడ్ల సదాశివ్, రాజారాం, పూర్ణచందర్, యువ మోర్చా నాయకులు శ్రీహర్ష, శ్రీకాంత్ పటేల్, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-తాడ్వాయి

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు, ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాడ్వాయి తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జాటోత్ రాధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ఆషాలకు భారీగా వేతనాలు ఇస్తున్నామని చెబుతూ ఆచరణలో పారితోషికాలే ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన కరోనా రిస్క్ అలవెన్స్ తన ఖాతాలో వేసుకుంది కానీ విడుదల చెయ్యటానికి చేతులు రావటం లేదు అన్నారు. ఆరు నెలల పి ఆర్ సి ఏరియర్స్ ఇవ్వాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఫిక్స్ వేతనం రూ.10000 అమలు చేస్తున్నారు. కేరళ రాష్ట్రంలో 18000/- ఇస్తున్నారు. ధనిక రాష్ట్రం బంగారు తెలంగాణలో కనీసం ప్రమాద భీమా సౌకర్యం పొందలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నది. కంటి వెలుగు,లెప్రసీ,మలేరియా, టిబి సర్వే ల బిల్లులు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు మధురాణి, పుష్ప, సులోచన, నాగమణి, కవిత, మాధవి, రజిత, సుధ, జాన్సీ, రాణి తదితరులు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని హరిహర క్షేతంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతలు ఇచ్చే విరాళాలతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చాలామంది నెలకు రూ.పది వేల విరాళాన్ని అందిస్తుండగా మరి కొంతమంది నెలకు రూ.500 విరాళాన్ని కూడా అందించి అన్నదానంలో తమ సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. మునుముందు ఈకార్యక్రమాలను మరింత ఉన్నతంగా నిర్వహించేందుకు దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని ఈ అన్నదానంలో అందరూ పాత్రులు కావాలని కోరుతున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

గుత్తి కోయ కన్నయ్య గూడెంలో హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని సోమల గడ్డ పంచాయతీ పరిధిలోగల గుత్తి కోయ కన్నయ్య గూడెంలో శనివారం హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ తెలిపారు. సుమారు 6 కిలోమీటర్లు కాలినడకన సోమల గడ్డ ఊరు పక్కనుండి ఇసుక దిబ్బల్లో వాగులు, వంకలు దాటుతూ ఈ గూడెంకు చేరుకోవడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 68 మందిని పరీక్షించినట్లు వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ తెలిపారు. ఆరుగురు జ్వరం కేసులు, ముగ్గురు గర్భిణీ స్త్రీలను పరీక్షించినట్లు తెలిపారు. మిగతా వారిని సాధారణంగా పరీక్షించినట్లు డాక్టర్ పేర్కొన్నారు. వర్షాకాలంలో త్రాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వేడి చేసి చల్లారిన నీటిని వడపోసుకుని తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిదని సూచించారు. దగ్గు జలుబు వంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స పొందాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ ఇ ఓ సురేష్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య, కష్ణయ్యలు పాల్గొన్నారు.

వరద బాధితులకు టీడబ్ల్యూ జాక్ ఉపాధ్యాయుల సహకారం



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూర్ నాగారం ఐటిడిఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన టిడబ్ల్యూ జాక్ ఉపాధ్యాయుల సంఘం మండలంలోని ఇటీవల వరదలతో ముంచెత్తిన కొండాయి , దొడ్ల , మల్యాల గ్రామాల్లో శనివారం పర్యటించారు. వరదలతో తల్లడిల్లిన బాధితులను పలకరించారు. ఆయా గ్రామాల్లోని 240 మంది బాధిత కుటుంబాలకు రూ.మూడున్నర లక్షల విలువైన కుటుంబానికి సరిపడే వస్తువులను అందించారు . కాగా ఈ వస్తువులను ఆశ్రమ పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ జాక్ స్టేట్ చైర్మన్ శ్రీరాములు, ఐటిడిఎ స్థాయి చైర్మన్ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ చెంచయ్య, కో చైర్మన్ రవి తోపాటు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి జెడ్పీటీసీ ఆర్థికసాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రానికి చెందిన సన్నగుండ్ల సాగర్ (65) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు శనివారం మతదేహాన్ని సందర్శించి నివాళలర్పించారు. సాగర్ కుటుంబ సభ్యులకు రూ.4000 రూ" ఆర్థిక సాయం అందించారు. సాగర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొఆప్షన్ సభ్యులు మహ్మద్ బాబర్, నాయకులు దొంక వెంకన్న, బొల్లం శివ, తుమ్మల శివ, మునిగల వెంకన్న, కిర్తి రవి, జన్ను కరుణాకర్, ఇంద్ర రెడ్డి, ప్రకాష్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ కల్లేపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

శ్రీ నారాయణ హైస్కూల్ బ్లూ కలర్ డే



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్లో శనివారం నీటిని ఆదా అనే థీమ్‌లో బ్లూ కలర్ డేని ఘనంగా జరుపుకున్నాము. విద్యార్థులు డ్రాయింగ్, డ్యాన్స్ మరియు స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్‌లో పాల్గొని, సేవ్ వాటర్ అనే అంశంపై స్కిట్‌లను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రిన్సిపాల్ స్రవంతి, కరస్పాండెంట్ భానుచందర్ , డైరెక్టర్ రవి ఎస్, పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రీన్ వుడ్ పాఠశాలలో మాక్ పోలింగ్



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో శనివారంవిద్యార్థులు మాక్ పోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా 730 మంది విద్యార్థులు మాక్ పోలింగ్ లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాల పీపుల్ లీడర్ గా ఏడుగురు విద్యార్థులు పోటీలో నిలువగా పదవ తరగతి విద్యార్థి సిహెచ్ మణికుమార్ విజయం సాధించాడు. అలాగే అసిస్టెంట్ పీపుల్ లీడర్ గా ఎనిమిది మంది విద్యార్థులు పోటీలో నిలువగా జి శివ నాగచక్రిక విజయం సాధించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశ కార్యక్రమంలో కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రాజ్ కుమార్ లు విద్యార్థులను అభినందించి విజేతలతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక వ్యవస్థలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దేశాభివద్ధికి పాటుపడి నాయకులను ఎన్నుకోవాలని అన్నారు అలాగే మీరు కూడా భవిష్యత్తులో రాజకీయాల్లోకి రావాలని అవినీతి వ్యవస్థను రూపుమాపి స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలకాలని సుపరిపాలన అందించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-కాటారం

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగరాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. పని భారాన్ని తగ్గించాలని, హెల్త్ కార్డు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కే రాజేశ్వరి, పద్మ, సమ్మక్క, జయప్రద, అంజు, రమాదేవి, సంధ్య, శైలజ, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-టేకుమట్ల



జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను మండలంలోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జీఎంఆర్‌ఎం ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతమ్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్‌ఎంఆర్ పొలాల ఫంక్షన్ హాల్ లో జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి గండ్ర గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని, భూపాలపల్లి, గణపురం, శాయంపేట, మొగుళ్లపల్లి, రేగొండ మండలాల్లో ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. వచ్చే నెల 1న మండలంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ కొరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి40 సంవత్సరాల వయసు లోపు వారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని దీని కొరకు ఆధార్ కార్డ్ జిరాక్స్, ఎస్ఎస్ సిమెమో జిరాక్స్, 2 పాస్ ఫోటోలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని ఆయన తెలిపారు . శిక్షణ పూర్తి అయిన తర్వాత డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదా అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పోశాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం దామరకుంట సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్ సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అనురాధ ఆగస్టు 26న ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో18, ఎస్ సి 18, ఎస్టీ 1, బిసి 4, మైనార్టీ 1, ఓసి 1, బైపీసీలు 3 సీట్లు కు ఎస్టి 3 ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఒర్జినల్ పత్రాలతో కళాశాలకు వచ్చి సంప్రదించాలని పేర్కొన్నారు. ఆగస్టు 28 వ తేదీలోపు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి





సిఐటియు జిల్లా నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి,సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశాలతో కలిసి ధర్నా నిర్వహించారు. . అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు అందజేశారు.

మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మండల తహసిల్దార్ ఆఫీస్ ముందుశనివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా చేసి తహసీల్దార్ కి వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది. ఆశ వర్కర్స్ కాళేశ్వరం పీ హెచ్ సి అధ్యక్షురాలు శైలజ, అంబట్ పల్లి పి, హెచ్, సి అధ్యక్షురాలు నాగలక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ మాట్లాడుతూ. బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి 32 రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రింట్ తీసి ప్రభుత్వం సప్లై చేయాలి, కూడుకున్న ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలి, ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలి ఆశా వర్కర్లలో ఏఎన్ఎం చేసిన వారిని గుర్తించి ఏఎన్ఎంలుగా తీసుకోవాలి ఆశా వర్కర్లకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యము కల్పించాలి హెల్త్ కార్డులు ఇవ్వాలి ప్రమాద బీమా సౌకర్యం 25 లక్షలు ఇవ్వాలి ఈ డిమాండ్లన్నీ కూడా తక్షణమే పరిష్కరించేలా ప్రభుత్వం దశ్తిటికి తీసుకవెల్లాలని అన్నారు. లేనియెడల భూపాలపల్లి జయశంకర్ జిల్లాలో పనిచేస్తున్న ఆశా వర్కర్ల అందరిని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని జిల్లా అధికారులను ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ రుద్ర, మాదివి, శైలజ, శ్రీలత, సుశీల, ప్రేమలత, సుజాత, సరస్వతి, సమ్మక్క, తిరుపతమ్మ యశోద, స్వప్న, నిర్మల, మల్లేశ్వరి, రాధికా పాల్గొన్నారు.

నవతెలంగాణ -మహాముత్తారం

ఆశ వర్కర్ కు ప్రభుత్వం 18 వేల జీతం ఇవ్వాలనిమహాముత్తారం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందాము. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్లో పని చేయడం బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర జబ్బులను గుర్తిస్తున్నాము. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను గ్రామాలలో ఇంటి వద్ద ప్రజలకు అందజేస్తున్నాము. చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని ఆశ వర్కర్లు ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతం 18 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఅన్ని గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

కుల సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల కేంద్రంగా రెవెన్యూ సబ్ డివిజన్ గా ప్రకటించాలనిశనివారం 20 వివిధ కుల సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో తాసిల్దార్ లక్ష్మి రాజయ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగాకుల సంఘాల నాయకులు మాట్లాడుతూ మహాదేవపూర్ మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని పూర్వ కాలం నుండి మహాదేవపూర్ తాలూకగా ఇక్కడి నుండే అన్ని సబ్ డివిజన్ వారిగా శాఖలు ఉండేవని అన్నారు.ఒకప్పుడు రోడ్డు మార్గం సరిగా లేని సమయంలో రవాణా సౌకర్యాలు లేకున్నా అన్ని విధాల కార్యాలయాలు ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వం కాటారం మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తామని ప్రకటన విడుదల చేయడం మహాదేవపూర్ ప్రాంత వాసులను అభివద్ధికి దూరం చేయాలని తప్పుడు ఆలోచనతో నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి తో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉన్నాయని అన్నారు ప్రభుత్వం పునరాలోచించి మహాదేవపూర్ మండల కేంద్రం గా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసి అభివద్ధి దిశగా నడిపించే విధంగా కషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో అన్ని వర్గాల సహకారంతో రెవెన్యూ డివిజన్ సాధించుకునేలా కార్యచరణ ప్రకటించి ముందుకెళ్తామని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల మ్మార్పీఎస్ అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్,మాల మహానాడు బుర్రి శివరాజ్, తుడుం దెబ్బ అధ్యక్షుడు మడే కుమార్,మున్నూరు కాపు సంఘం నాయకుడు సాగర్ల రాజు,యాదవ సంఘం నాయకుడు బాపు యాదవ్,మైనారిటీ నాయకుడు రౌఫ్,నాయి బ్రాహ్మణ,మేరకుల, గంగపుత్ర,విశ్వబ్రాహ్మణ,రజక, మైనార్టీ, ఆరకటిక దేవాంగ కుల సంఘం అధ్యక్షులు, పాల్గొనగా స్థానిక అన్ని పార్టీ నాయకులు కూడాసానుకూలంగా స్పందించాలని సందర్భంగా కోరారు.

పుట్ట మదన్న నాయకత్వంలో రానున్న రోజుల్లో మన ప్రాంతంలోఎనలేని అభివృద్ధి

పలిమెల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



పది రోజుల క్రితం కరీంనగర్ కేంద్రంగా జరిగిన మంథని నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ శిక్షణ తరగతులలో భూపాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌లకు వచ్చిన ఆలోచనే కాటారం రెవిన్యూ డివిజన్ గా అవతరించినదని పలిమేల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. పుట్ట మధుకర్ పట్టుపట్టి శ్రీహర్షిని రాకేష్ గారిని తీసుకుని పోయి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి విన్నవించి.మళ్ళీ పట్టు వదలని విక్రమార్కుడిలా కాటారం రెవెన్యూ డివిజన్ సాధించారనిపలిమిలా టిఆర్ఎస్ అధ్యక్షులుజవ్వాజి తిరుపతివారం విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా అన్నారుఐదు మండలాల కూడలి కాటారం కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కల సాకారం కావడానికి కషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి పుట్ట మధుకర్ గారికి భూపాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ పలిమేల మండల రైతులు.ప్రజల పక్షాన కతజ్ఞతలు తెలియజేశారు.కొంతమంది పాత ఉత్తరాలు చూపుతూ నేనే ముందు ఇచ్చిన అని అంటున్నాడని ఎందరో ఎన్నెన్నో అనుకుంటరు వాళ్ళ కోరికలు తీరవని వాళ్ళు అభివద్ధి నిరోధకులని వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు ఏమి అభివద్ధి చేయలేదని ఇప్పుడు కూడా వాళ్ళు ఏమి చేయలేరని.పది రోజులలో మూడు సార్లు ముఖ్యమంత్రిని కలిసి పట్టు పట్టి నోటిఫికేషన్ ఇప్పించిన ఘనత పుట్ట మదన్నకు జక్కు శ్రీహర్షిని రాకేష్ గారికే దక్కుతుందని అన్నారు. నా అభ్యర్థన మేరకు పలిమేల మండలంలోని నూతన పరిపాలన భవనాల నిర్మాణం. సాగునీటి రిజర్వాయర్ గురించి పుట్ట మధుకర్ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దష్టికి తీసుకెళ్లారని త్వరలోనే మన మండల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీతోని .పుట్ట మదన్నతోనే మన ప్రాంతం అభివద్ధి చెందుతుందని రాబోయే ఎన్నికల్లో పుట్ట మదన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కొత్తగూడెం సీఎంఓకు ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ -కోల్ బెల్ట్

ఈనెల పదవీ విరమణ పొందబోతున్న బి.వెంకటేశ్వరరావు (సీఎమ్ఓ) కొత్తగూడెం కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ సన్మాన గ్రహీతతో తనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఆయన సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీత మాట్లాడుతూ తనకు సన్మానం చేసి గౌరవించిన వారందరికీ ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎస్. జోతి, కేటికే ఓసి టు పిఓ వెంకట్రామిరెడ్డి, డివై సీఎంఓ డాక్టర్ పద్మజ , డిజీ ఎం (సివిల్) రవికుమార్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, ఎన్విరాన్మెంటల్ అధికారి కష్ణ ప్రసాద్ , ఐటీ మేనేజర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

పౌరులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం నుండి రెండు రోజులు అనగా ఆగస్టు 26,27 మరియు సెప్టెంబర్ 3,4 తేదీల్లో ఓటుహక్కు నమోదు కోసం ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని,అక్టోబర్ 1,2023 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు కోసం ధరకాస్తు చేసుకోవచ్చని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి సెప్టెంబర్ 19 తుది గడువు గా ఎన్నికల సంఘం నిర్ణయించిందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిట్యాల ఎస్సై జె రమేష్ అన్నారు ఆయన సూచన మేరకు చిట్యాల పోలీస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద చిట్యాల పోలీస్లు సైబర్ నేరాల పట్ల ఎలా వ్యవహరించాలని పలు అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ బ్యాంకు ఖాతాల పట్ల ఓటీపీల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు సెల్ ఫోన్ లో నిక్షిప్తం చేసుకున్న సమాచారాన్ని ఏటీఎం పిన్ నెంబర్లను ఇతరులతో పంచుకోరాదని పేర్కొన్నారు. ప్రజల అకౌంట్లో నుండి ఎవరైనా సైబర్ క్రైమ్ ద్వారా డబ్బును దోపిడీ చేస్తే 24 గంటల్లోపు పోలీసులకు సమాచారాన్ని అందించాలని సూచించారు .అలాగైతే వారిని పట్టుకునే ఛాన్స్ అధికంగా ఉంటుందని తెలిపారు. తిరిగి డబ్బులు వచ్చే అవకాశం అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు కొత్త వ్యక్తులకు పరిచయం లేని వ్యక్తులకు ఏటీఎంలో కి వెళ్ళినప్పుడు ఏటీఎం పిన్ నెంబర్లను ఇవ్వరాదని పంచుకోరాదని సూచించారు. ఎవరైనా పరిచయం లేని వ్యక్తులు తమ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి ఇన్సూరెన్స్ చేస్తామని లేదా మీ బ్యాంక్ అకౌంట్ పిన్ నెంబర్ తెలుపాలని సూచించిన పరిచయం లేని వ్యక్తులకు ఎలాంటి సమాచారాన్ని ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పోలీసులు, మహిళ పోలీస్ సిబంది ప్రజలు పాల్గొన్నారు.

మందరగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తహశీల్దార్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ పూర్ మండల కేంద్రము లోని మందరగిరి వెంకటేశ్వర స్వామి వారినిశనివారం దర్శించుకున్న మహాదేవపూర్ తహశీల్దార్ లక్ష్మి రాజయ్య . ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ పలినేని శ్రీనివాస్ రావు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేసి సన్మానించారు.ఆయన వెంట ధర్మకర్తలు స్థానిక పూజారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో హరితహారం

నవతెలంగాణ-మహాముత్తారం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన హరిత హారంలో భాగంగా కోటి వక్షార్చన కార్య క్రమం లో భాగంగా ములుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ పంచాయతి కార్య దర్శి లక్ష్మి ఉపాధ్యాయు లు విద్యార్థులు , ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు.

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-ములుగు

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేశారు. అనంతరం కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, ఉపాధ్యక్షురాలు సిహెచ్ మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ఆషాలకు భారీగా వేతనాలు ఇస్తున్నామని చెబుతూ ఆచరణలో పారితోషికాలే ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన కరోనా రిస్క్ అలవెన్స్ తన ఖాతాలో వేసుకుంది కానీ విడుదల చెయ్యటానికి చేతులు రావటం లేదు అన్నారు. ఆరు నెలల పి ఆర్ సి ఏరియర్స్ ఇవ్వాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఫిక్స్ వేతనం రూ.10 వేలు అమలు చేస్తున్నారు.కేరళ రాష్ట్రలో 18 వేలు ఇస్తున్నారు. ధనిక రాష్ట్రం బంగారు తెలంగాణలో కనీసం ప్రమాద భీమా సౌకర్యం పొందలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నది.కంటి వెలుగు,లెప్రసీ,మలేరియా, టిబి సర్వే ల బిల్లులు అన్నారు. ఈ కార్యక్రమంలో రజిత,రమణకాంత, రేణుక, కవిత,సమ్మక్క,విజయ, శ్రావణి, రమాదేవి పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అరికట్టాలి



నవతెలంగాణ-వాజేడు

మాణిపూర్ లో మహిళాలపై జరుగుతున్న దాడులకు బిజెపి బాధ్యత వహించాలని, దాడులను అరికట్టటంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని,ఐద్వ జిల్లా అధ్యక్షులు బచ్చల సౌమ్య అన్నారు. ఐద్వా అద్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,తహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సౌమ్య మాట్లాడుతూ రోజు రోజు కి మహిళల పై అత్యాచారాలు దాడులు పెరుగుతున్నాయని, అరికట్టటం లో కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రలలోని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, మాణిపూర్ లో జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోక ముందే తెలంగాణ లో స్వాతంత్ర దినోత్సవం రోజునే రక్షించాల్సిన పోలీస్ లే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గిరిజన మహిళాపై లేకప్ లో పెట్టి చిత్రహింసలు పెట్టారని, మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. మహిళలపై జరిగే అఘాత్యాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా నాయకులు పెదం రమాదేవి, పాయం కుమారి, దుబ్బా లలిత, గొంది సీత, కారం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం లోని పోట్లపూర్ గ్రామానికి చెందిన బానోత్ సమ్మక్క కేశానాయక్ ఇల్లు విద్యుత్తు షాట్ సర్క్యూట్ తో శుక్రవారం పూర్తిగా కాలిపోగా వారిని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క పరామర్శించి ఆర్థిక సాయం తో పాటు నిత్యావసర వస్తువులు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేశా నాయక్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అని ప్రభుత్వం బాధిత కుటుంబానికి తక్షణ సాయం తో పాటు డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,స్థానిక సర్పంచ్ అంకి రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు అర్షమ్ రఘు,గ్రామ కమిటీ అధ్యక్షులు సారయ్య,ములుగు ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, కార్యదర్శి గుంటోజు శంకరయ్య మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జూ,మహిళా నాయకురాలు పల్లె రజిత,రామకష్ణ,రాజు తో గ్రామస్థులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మథర్‌థెరిస్సా జయంతి వేడుకలు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మదర్ థెరిస్సా 113వ జయంతి వేడుకలను పరిచర్యలు పాస్టర్స్ ప్రకాష్ , సురేష్ ల ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోటలో నిర్వహించారు. మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట చర్చిలో శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా రాపల్లికోట స్కూల్ లో పిల్లలకు స్వీట్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. అనంతరం మదర్ థెరిస్సా గారి 113వ జయంతి సంద్భంగా సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రజలందరికీ మదర్ థెరిస్సా 113 జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు , ప్రేయర్ టీం సభ్యులు, స్కూల్ హెచ్ఎం ప్రకాష్ , తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇనుగుర్తి ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలోని ఉపాధ్యాయుల బడి ప్రకారం స్కూల్ బ్యాగ్ పాలసీ 2020లో కొత్త మార్గదర్శకాలకు అనుగుణంగా 2022 నుండి 2023-24 సంవత్సరంలో భాగంగా అకాడమిక్ క్యాలెండర్‌లో ప్రతి నాలుగవ శనివారం నో బ్యాగ్ డేగా పాటించాలని తెలంగాణ ప్రభుత్వం విద్యా శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జడ్.పి.హెచ్.ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 8వ తరగతి పిల్లలను ఏ .బి .సి. గ్రూపులుగా చేసి గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. ఎ గ్రూపు పిల్లలు డాక్టర్ను ప్రశ్నించి ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలు, మందులు, ట్రీట్మెంట్, పనిచేయుట సమయాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎక్కువ మంది జ్వరం, బిపి షుగర్, కండ్ల కలక గురించి వస్తున్నారని చెప్పడం జరిగింది. బి గ్రూప్ పిల్లలు మెడిసిన్ సెంటర్లో అడిగిన ప్రశ్నలు, ఏమీ రోగాలకు మందులు ఇస్తున్నారు. క్యాన్సర్ కు మందులు ఉన్నాయా, కోతి, కుక్క,తేలు,పాము కాటుకు మందులు ఉన్నాయా అని ప్రశ్నించడం జరిగింది. సి గ్రూపు పిల్లలను కొందరి ఇంటికి వెళ్లి గ్రామ పిహెచ్‌సి గురించి సర్వే చేయడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్లు మంచిగా చూస్తున్నారని, మందులు మంచిగా పని చేస్తున్నాయని, సమయానికి వస్తున్నారని చెప్పడం జరిగింది. మరి కొంతమంది విద్యార్థులకు రోల్ ప్లే స్కిట్, కన్వర్‌స్టేషన్‌లో పాల్గొన్నారు. మిగతా విద్యార్థులు డాన్సులు, ప్రయోగాలు క్విజ్ ప్రోగ్రాలను నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ చేపట్టినటువంటి బ్లాక్ డే కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం అని ప్రతి ఒక్క పిల్లలు వారి యొక్క ప్రతిభను చూపించుకోవడానికి ఇది ఒక రోజుగా నిలుస్తున్నదని ఈ కార్యక్రమం చేపట్టడంతో ఇనుగుర్తి పాఠశాలలో ప్రతిరోజు పిల్లలు చురుగ్గా వస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.గోపి, ఏ.యాకయ్య,ఎం.ప్రవీణ్ కుమార్. సిహెచ్.హరినాథ్ బాబు, ఎం.శ్రీనివాసరావు, కే.కుమారస్వామి, కే.యాకయ్య, వి.సతీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలు చెరువులో వదిలిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లలను పెద్ద చెరువులో మత్స్యకారులు, అధికారులు, మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్‌తో కలిసి చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులో పుడిక తీసి కాళేశ్వరం జలాలతో చెరువులను నింపి ఉచిత చేప పిల్లలు అందించడం ద్వారా నేడు తెలంగాణలో చేపల వృద్ధి పెరిగిందని మత్స్యకారులు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మహబూబాద్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మాదారపు సత్యనారాయణరావు, మహబూబాద్ జిల్లా డిఎఫ్ఓ కృష్ణవేణి, కేసముద్రం విలేజ్ సర్పంచ్ యనమల ప్రభాకర్ , కేసంద్రం ఎంపిటిసి సట్ల వెంకన్న, కొమ్ము స్వాతి రాహుల్,రడం శ్రీనివాస్ ,సట్ల శ్రీనివాస్ ,గాధగోని వీరన్న, దీకొండ వెంకన్న ,నజీర్ అహ్మద్ ,కంముటంశ్రీనివాస్, ఆగే వెంకన్న, వీరు నాయక్ మచ్చ పారిశ్రామిక సొసైటీ చైర్మన్ ,డైరెక్టర్ వివిధ గ్రామాల సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు, భారాస నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

బీజేపీ అధికారమే లక్ష్యంగా పని చేయాలి

కర్నాటక ఎమ్మెల్యే మహేష్ తెంగినకై

నవతెలంగాణ-పెద్దవంగర

తొమ్మిదేళ్ల మోదీ పాలనలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బూత్ స్థాయిలో ప్రజలకు వివరించి పార్టీ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ కర్నాటక ఎమ్మెల్యే మహేష్ తెంగినకై అన్నారు. బీజేపీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ అధ్యక్షతన సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం ఆయన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, పెదగాని సోమయ్య లతో కలిసి ప్రసంగించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో చేపట్టిన తొమ్మిదేళ్ల పాలనలో పలు సంక్షేమ పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిని ప్రతీ ఇంటికి వివరించి, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అటు కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, పాకనాటి దామోదర్ రెడ్డి, కుందూరు గోపాల్ రెడ్డి, రంగు రాములు, పూసల శ్రీమాన్, సుంకరనేనీ కోటి, సాయిని ఝాన్సీ రవి, మోడపల్లి సోమన్న, రచ్చకుమార్, కొలుపుల శంకర్, తలారి సోమన్న, తొర్రూరు, పాలకుర్తి మండల అధ్యక్షులు బొచ్చు సురేష్, కమ్మగాని శ్రీకాంత్, జాటోత్ శంకర్, జాటోత్ దేవేందర్, జలగం ఆనంద్, ఉడుత శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన డిక్లరేషన్‌ను అన్ని పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల తరాలు మారినా తలరాతలు మారలేదన్న చందంగా నేటికి గిరిజన సమస్యలు సమస్యలుగానే ఉనాయని, నీళ్ల, నిధులు, నియమకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఎర్పడి 10 సంవత్సరాలు కావస్తున్నా పూర్తి స్థాయిలో గిరిజనులకు న్యాయం జరగకపోవడం ప్రశ్నర్థకమని, రాష్ట్రంలో సమీపిస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో గిరిజన స్థితిగతులు మరియు రాజ్యాంగ పరమైన హక్కులు, చట్టాలను పరిగణలోకి తీసుకోని గిరిజన డిక్లరేషన్‌ను అన్ని పార్టీలు ఎన్నికల మేనిఫేస్టోలో చేర్చి పకడ్బందిగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు దాదాపు 100 అసెంబ్లి, 17 పార్లమేంట్ స్థానాలలో ఘణనీయ సంఖ్యలో అన్ని జిల్లాల యందు నివాసం ఉంటున్నారని, కాని ఈ రాష్ట్రంలో కేవలం 12 అసెంబ్లీ స్థానాలు, 2 పార్లమేంట్ స్థానాలకు మాత్రమే పరిమితం చేసి గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించారని, మిగత స్థానాలలో దాదాపుగా 55% గిరిజన జనాభా కలిగినను చట్ట సభలో ఎలాంటి రాజకీయ పరమైన రిజర్వేషన్ కల్పించకపోవడం తీరని లోటు కావునా జనరల్ స్థానాలలో గిరిజనుల ఓటు శాతాన్ని పరిగణలో తీసుకోని 20 వేలకు పైబడి గిరిజన ఓట్లు కలిగిన స్థానాలలో గిరిజనులను చట్టసభలో రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. గిరిజనులకు ఉపముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలి, జనాభా ప్రాతిపదికన రాష్ట్రంలో 4 ఎమ్మెల్సీ స్థానాలు, 2 రాజ్యసభ స్థానాలు కేటాయించాలని, నూతన గ్రామ పంచాయితీలను రెవెన్యూ గ్రామ పంచాయితీలుగా గుర్తించి, కర్ణాటక రాష్ట్ర తరహా తండా డవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేసి 500 కోట్లు బడ్జెట్ కేటాయించి, ప్రభుత్వ శాఖల ఉద్యోగాలను స్థానిక గిరిజనులచే భర్తి చేయాలని కోరారు. ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసి గిరిజనుల పై భౌతిక దాడులను అరికట్టాలి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందిగా అమలు పర్చాలని అన్నారు. గతంలో గిరిజన శాఖ యందు ఉన్న ఐ.టి.డి.ఎ, యం.ఎ.డి.ఎ, పి.టి.జి, డి.టి.జి, క్లస్టర్లు, ట్రైకార్, జి.సి.సి, ట్రిప్కో, ట్రిమ్కో, లాంటి కార్యక్రమాలు చేపట్టి ఏజేన్సి చట్టాలు జి.ఓ నెం. 3, 1/70 యాక్ట్ పిసా చట్టం, సమతా జడ్జిమెంట్‌లను పకడ్బందిగా అమలు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శ్రీశ్రీ హాథీరామ్ బావోజి మరియు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ భవ్య మందిరాలు నిర్మాణం చేపట్టి, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించి గిరిజన పూజారులకు దీప, ధూప నైవేద్యం పథకం ద్వారా గౌరవ వేతనం కింద 10 వేల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ట్రైబల్ కల్చరల్ రిసెర్చ్ ట్రైనింగ్ అథారిటీస్‌ను పకడ్బందిగా అమలు పరిచి ట్రైబల్ యూని వర్సిటిని ఈ రాష్ట్రంలో నెలకొల్పాలని, గిరిజనులు అనారోగ్య బారిన పడితే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పోరేట్ అసుపత్రి యందు ఉచిత వైద్యం అందించాలని, తెలంగాణ రాష్ట్రం ఎర్పడిన తదుపరి లభించవలసిన 10% రిజర్వేషన్ ప్రభుత్వ జాప్యం వల్ల ఈ 10 సంవత్సరాలు గిరిజనులను అన్ని రంగాల యందు నష్టపోయారు కావున గిరిజన డిక్లరేన్‌ను అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో వారి సమస్యను చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, వినోద్ నాయక్, విక్రమ్ నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

నియోజక వర్గంలో బీజేపీ పటిష్ఠంగా ఉంది : ఎమ్మెల్యే పాటిల్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజక వర్గంలో బీజేపి పార్టీ పటిష్ఠంగా ఉందని, బీజేపి నేత, కర్ణాటక ఎమ్మెల్యే ఎంఆర్. పాటిల్ అన్నారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ఒక్కో రోజు ఒక్కో మండలంలో పర్యటించి పార్టీ స్థితి గతులను పరిశీలించానని, కార్యకర్తలు ఉత్సాహ వంతంగా ఉన్నారని, ఏ స్థాయికి చూసినా, తమ పార్టీలో యూనిటీ ఉందన్నారు. అంతటా కేంద్ర, రాష్ట్ర పథకాలపై వివరించడం జరిగిందని అన్నారు. ప్రజల్లో కూడా బీజేపీపై విశ్వాసం పెరుగతుందని, రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ జెండా ఎగురవేసేందుకు సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ పాలనపై ప్రజలు నిరాసక్తితో ఉన్నారని, సామాన్య ప్రజలపై ధరల భారం మోపి, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని పేర్కొన్నారు. ఇక్కడి పార్టీ పరిస్థితులపై కేంద్ర పార్టీకి నివేదిక అందజేస్తామని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ పక్షాన ప్రవాస్ యోజనలో భాగంగా కర్ణాటక ఎమ్మెల్యే ఎంఆర్ పాటిల్ బీజేపీ అధినాయకత్వ సూచనలతో వచ్చారని, ఒక్కోరోజు ఒక్కో మండలంలో పర్యటించి పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో లీగల్ సెల్ కో కన్వీనర్ విజయరావు, వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు గట్టు క్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, రాజ్ కుమార్, శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి చూపులు బిజెపి వైపు ఉన్నాయని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే పాటిల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గౌడ సంఘం భవనంలో బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గొరిగె సంపత్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశం జరిగింది. నియోజకవర్గ ప్రవాసి కర్ణాటక రాష్ట్ర కుంధ్గోల్ ఎమ్మెల్యే పాటిల్‌తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ పాల్గొని, మాజీ భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ ఐలోనీ అంజి రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగెంధర్ రెడ్డి,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు సోమిడి వెంకట్ రెడ్డి,ఎస్సీ మొర్చా జిల్లా అధ్యక్షులు పసుల అశోక్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ దుసరి విజయ్ కుమార్,నాగరాజు, మండల పరిధిలోని ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చల మండల అధ్యక్షులు నాయకులు,శక్తి కేంద్ర ఇంఛార్జిలు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మండల కమిటీ,బూత్ కమిటీలు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకోవాలి : ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు



హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను ప్రతి ఒక్కరూ బతికించుకునే బాధ్యత తీసుకోవాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, ఇన్చార్జి ఎంపీడీవో బండారు పార్థసారధి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవంలో భాగంగా హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం ఆ గ్రామ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 1000 మొక్కలు నాటి బ్రతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని దానిలో భాగంగానే ఈరోజు ఈ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో బండారు పార్థసారధి, ఏపీవో మాధవి, పంచాయతీ కార్యదర్శి కోచర్ల వెంకటేశ్వర్లు, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వృక్షాలే ప్రాణవాలికి రక్ష

మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున

నవతెలంగాణ-జనగామ

వృక్షాలు ప్రాణవాళికి రక్షణ అని మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున అన్నారు. కోటి వృక్షాఅర్చన కార్యక్రమం భాగంగా శనివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లోని 2వ వార్డు, హనుమకొండ రోడ్డులో ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రారంభించడం జరిగింది. కౌన్సిలర్లు ఆ ప్రాంత ప్రజలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అడవులు మానవాళికి ఎంతో ఉపయోగకరమన్నారు. అడవులను మరింత పెంచవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ మేకల రాంప్రసాద్, వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత,ఇంచార్జ్ కమిషనర్ ఏ.మహిపాల్, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

